తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
06 డిసెంబర్ 2025
పేజీలు : 11

## అభ్యర్థుల్లారా..
# తస్మాత్ జాగ్రత్త

**కృష్ణ, డిసెంబర్ 5 (జనం సాక్షి ):**
జరుగుతున్న సర్పంచి ఎలక్షన్లో కొందరు నేనున్నాను... నా.. సపోర్టు పూర్తిగా... నీకే ఉంటుంది నిన్ను గెలిపించేంతవరకు విశ్రమించను అని మాటలో చెబుతూ నా తరపు ఓట్లు... సంఖ్యలో పైగా ఉంటాయి నేను చెబితే కచ్చితంగా వేసే ఓట్లు చాలా ఉంటాయి అని నమ్మబలుకుతున్నారు. మా కులపోళ్లు.. మా.. ఇంటి పేరు గల్లోళ్ళు .. చాలామంది ఉన్నారు. మా రాజకీయ పలుకుబడిలో ఓట్లన్నీ నీకే వేస్తాను అంటూ కలిసి ప్రచారం చేస్తారు. రేపు ఎన్నికలు అనగా ఈరోజు రాత్రి అవతలి వాళ్ళతో కుమ్మక్కై నిన్ను నిలువుగా ముంచుతారు. అవతలి వాళ్ళ దగ్గర నీకు తెలియకుండా కావాల్సినంత సొమ్ము నొక్కిస్తారు. ఇలాంటివి వారికి వెన్నుతో పెట్టిన విద్య ఎన్నికలు వస్తాయి. అంటే వారికి ఎక్కడ లేని సంతోషం, ఇరువర్గాల నుండి నొక్కేసి పల్లెలో ఉంటారు. అభ్యర్థులను అమాయకులను చేసే లక్ష్యంలో దండుకోవచ్చు, ఆచితూచి అడుగు వేయండి ఎవరిని నమ్ముకుని ఎన్నికలో దిగకండి మిమ్మల్ని ఉరికిస్తారు. వెనుక మర్ల , గోతులు తవ్వుతారు. ఎక్కడలేని ఎత్తుగడ మాటలు చెబుతారు. రాత్రి అనగా,, పగలనకా,, మీ మీటింగులు ఏర్పాటు చేసి అర్భటాలు చేస్తుంటారు. ఇలాంటి వాటిని నమ్మి ఉన్న ఆస్తులు పోగొట్టుకోకండి,



ఇష్టనుసారంగా డబ్బు ఎలా వెదజల్లకండి, మద్యం మాయలో పడి ప్రజలు ఓట్లు వేస్తారు అని అప్పులు అనుకోకండి గ్రామాల్లో మీ ఫేస్, వ్యాల్యూ ఎంత ఉందో చూసుకోండి, ప్రజలు చాలా చైతన్యవంతులయ్యారన్న సంగతి గుర్తుపెట్టుకోండి, గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కచ్చితంగా మీరు ఎన్నికల్లో పెట్టిన అన్ని నిధులు ఇవ్వచ్చు, ఇవ్వకపోవచ్చు..! గ్రామ అభివృద్ధి చేయొచ్చు.. చేయకపోవచ్చు..! మీరు ఎన్నికలు నిలబడేందుకు ఖచ్చితంగా ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చకపోయినా కనీసం 75% చేయాల్సి ఉంటుంది అందుకు మీరు సంసిద్ధిమా లేదా అని ఆలోచించుకొని ఎన్నికల్లో దిగండి. అంటూ పలువురు మేధావులు సూచిస్తున్నారు.

# నాణ్యత మైన వైద్య సేవలు అందించాలి

**కోమల్ జనని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**

**సంగారెడ్డి టౌన్ డిసెంబర్ 5 ( జనం సాక్షి)**
ప్రజలకు నాణ్యత మైన వైద్య సేవలను అందించాలని వైద్యం కోసం వచ్చిన రోగులకు మంచి వైద్య సేవలు అందించి సురక్షితంగా పంపాలని అన్నారు డాక్టర్లే ప్రజలకు దేవుళ్ళని అన్నారు , సంగారెడ్డి బైపాస్ రోడ్ లోనే ఉన్న కోమల్ జనని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని శుక్రవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చింత ప్రభాకర్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఅధునాతన వైద్య సదుపాయాలతో, అన్ని విభాగాల్లో నైపుణ్యం కలిగిన వైద్య బృందంతో వైద్య సేవలు అందించాలని ప్రభుత్వ ఆసుపత్రిలతో పాటు ప్రైవేట్ రంగ ఆసుపత్రిలు కూడా ఆరోగ్య సేవల విస్తరణలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఆస్పత్రి యజమాన్యం. డాక్టర్ కోమల్ జిత్ ఎమ్మెల్యే కు పుష్ప గుచ్చంతో స్వాగతం పలికి. ...శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యజమాన్యం డాక్టర్ కోమల్ జీత్ మాట్లాడుతూ అనుభవం గల డాక్టర్లచే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల



విజయలక్ష్మి రవి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోవర్ధన్ నాయక్, రాకేష్, నాయకులు జీవీ శ్రీనివాస్, అఖిల్ తదితరులు ఉన్నారు.

# కస్టమ్ మిల్లింగ్ రైస్ గడువులోపు పెట్టాలి



**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 5 (జనం సాక్షి):**
కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్) డెలివరి ప్రక్రియలో మిల్లర్లు అలసత్వం వీడాలని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద్, డిఎం సివిల్ సప్లై జగదీష్, రైస్‌మిల్లర్లతో అదనపు కలెక్టర్ నగేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా మిల్లులవారీగా కేటాయించిన ధాన్యం ఇప్పటివరకు అప్పగించిన బియ్యం వివరాలను తెలుసుకున్నారు. డెలివరి ప్రక్రియను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ *మిగతా 11లో..*

## నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన ఏసిపి



**హుస్నాబాద్, డిసెంబర్ 05:( జనం సాక్షి):-**
గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను హుస్నాబాద్ ఏ సీ పి సదానందం పరిశీలించారు. సిద్దిపేట్ జిల్లా లో మూడవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 లో భాగంగా మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా శుక్రవారం కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని బస్వాపూర్, శనిగరం, కోహెడ, సముద్రాల లోని గ్రామ పంచాయతీ లో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను హుస్నాబాద్ పోలీస్ ఏసీపి సదానందం, సీఐ శ్రీను చైతన్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసిపి *మిగతా 11లో..*

# డిజిటల్ హింస నిర్మూలన థీమ్‌తో విద్యార్థులకు అవగాహన



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 5 (జనం సాక్షి):**
మహిళలు, పిల్లల భద్రత కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని సానుకూల దిశలో వినియోగించడం ప్రతి పౌరుడి బాధ్యత అని జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్ అన్నారు. మెదక్ మహిళా భద్రతా విభాగం అదనపు డీజీపీ ఆదేశాల మేరకు శుక్రవారం మెదక్ బాయ్స్ జూనియర్ కళాశాలలో సైబర్ క్రైమ్ భరోసా సిబ్బందిచే నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళలపై లింగ ఆధారిత హింస నిర్మూలన కోసం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 16-రోజుల కార్యక్రమంలో భాగంగానే ఈ సదస్సు ఏర్పాటు చేసినట్లు అదనపు ఎస్పీ పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రత్యేకంగా నిర్ణయించిన 'డిజిటల్ హింస నిర్మూలన' థీమ్‌ను దృష్టిలో ఉంచుకుని, విద్యార్థులకు డిజిటల్ భద్రత, బాధ్యతాయుత ఆన్‌లైన్ ప్రవర్తనపై విస్తృతమైన అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. సోషల్ మీడియా, డిజిటల్ వేదికలపై మహిళలు, పిల్లలు ఎదుర్కొనే *మిగతా 11లో..*

## ఖిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార జోరు

**రింగు గుర్తుకే ఓటు వేసి సర్పంచ్ గా అశ్వీరాదించండి : ఆగారం పద్మమ్మ**

**ఖిల్లా ఘనపురం, 05, డిసెంబర్, (జనం సాక్షి ):**
ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో శుక్రవారం ఎన్నికల కోలహం మొదలైంది. ప్రధాన పార్టీ అయన కాంగ్రెస్ బలపరచిన అభ్యర్థి ఆగారం పద్మమ్మ ఎన్నికల ప్రచారం స్థానీకా కాలనీలలో నాయకులతో కలసి జోరుగా ప్రచారం మొదలు పెట్టారు. ప్రచారంలో ఆమె వెంట వివిధ కాలనిలా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు గడప గడప కు వెళ్లి ఆయా కుటుంబ సభ్యులతో మమేకమై రింగ్ గుర్తికే ఓటు వెయ్యాలని కోరారు. అనంతరం



ఓటర్స్ ను ఉద్దేశించి ఆగారం పద్మమ్మ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంతో నమ్మకంతో మాకు సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేయ్యడానికి అవకాశం ఇచ్చింది స్థానిక ప్రజల నుండి అశేష స్పందన వస్తుంది అని ప్రతి ఒక్క ఓటర్ కూడా మా రింగ్ గుర్తుకే ఓటు వెయ్యాలని ఒక్కసారి సర్పంచ్ గా అవకాశం ఇవ్వాలని ఓటర్స్‌ను కోరారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ్ కుమార్, గంజాయి రమేష్, మునుగాలా బాబు, అక్యారీ వెంకటేష్, నాగేశ్వర్, ఆగారం రాజు,రాములు, క్యామా రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



**సంగారెడ్డి టౌన్ డిసెంబర్ 05 (జనం సాక్షి)**
ఈ నెల 8,9 వ తేదీలలో ఫ్యూచర్ సిటీ వేదిక గా జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమ ఏర్పాటు పనులను శుక్రవారం టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్ర మలు, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబులు గ్లోబల్ సమ్మిట్ ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో అందుకు అనుగునంగా ఏర్పాట్లు చేయాలని ఆమె అధికారులకు సూచించారు. ఫ్యూచర్ సిటీ లో గ్లోబల్ సమ్మిట్ జరిగే ప్రాంతాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వెయ్యి మం దికి పైగా గ్లోబల్ డెలిగేట్స్ , 500 కు పైగా కంపెనీ ప్రతినిధులు హాజరుకానుండటం తో వారికి ఎలాంటి ఇబ్బంది కాకుండా ఏర్పాట్లు ఉండాలని ఆమె అధికారులను సూచించారు. ఈ కార్యక్రమం లో టీఎస్ఐఐసి ఎండి శశాంక్, సీఈ రవి కుమార్, ఈడి పవన్ , పలువురు ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు , పరిశ్రమల శాఖ అధికారులు పాల్గొన్నారు

## భక్తి శ్రద్దలతో దత్త జయంతి ఉత్సవాలు

**సంగారెడ్డి, డిసెంబర్ 05( జనం సాక్షి)**
శివానంద ఆశ్రమం లో భక్తి శ్రద్దలతో దత్త జయంతి ఉత్సవాలు నిర్వహించారు. బీరంగూడ గుట్ట శ్రీ శివానంద ఆశ్రమం లో 21 వ దత్తాత్రేయ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కారువర్గ సభ్యులు అడెల్లి రవీందర్ హాజరై స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజ కార్యక్రమాలు



నిర్వహించారు.ఈసందర్బంగా రవీందర్ మాట్లాడుతూ.. స్వామీజీ ఆశ్రమం లో ప్రత్యేక కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని తెలిపారు. ఆశ్రమంలో జరిగే ప్రతి కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారని ఆయన అన్నారు. అనంతరం నిర్వాహకులు నాగరాజు ప్రసాద్, భీమరాజు, విద్య సాగర్ రవీందర్ సన్మాయించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.



## అధికారులపై వత్తిడితోనే ఏకగ్రవాలు ?

**బిజెపి సీనియర్ నేత నామాజీ**




**నారాయణపేట జిల్లా బ్యూరో డిసెంబర్ 5(జనం సాక్షి)**
:పార్టీ గుర్తులు లేని పంచాయితీ ఎన్నికల్లోనూ అధికారపార్టీ నాయకులు అధికారులపై వత్తిడి చేసి ఏకగ్రీవం చేసుకుంటున్నారని ఇదెక్కడి ప్రజాస్వామ్యం అని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామా జీ ప్రశ్నించారు. శుక్రవారం ఆయన నారాయణపేటలో జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్, కేంద్ర ప్రభుత్వ మాజీ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ కుమార్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సాక్షాతూ సిఎం సొంత జిల్లాలో అధికార పార్టీ నాయకులు అధికారులపై వత్తిడి తెచ్చి సక్రమంగా ఉన్న నామినేషన్లను తిరస్కరించి ఏకగ్రీవం చేసుకుంటున్నారని ఆరోపించారు.నారాయణపేట మండలం లింగంపల్లి లో సర్పంచ్ పదవికి సరిత,భాగ్య ఇద్దరు నామినేషన్లు దాఖలు చేశారనీ తెలిపారు. అయితే నామినేషన్ల పరిశీలన అనంతరం ఇద్దరి నామినేషన్లు సక్రమంగా ఉన్నాయని నోటీసు బోర్డుపై ఫాం 6 అతికించారని తెలిపారు. ఆతరువాత 4వ తేదీ సాయంత్రం 5గంటల 27 నిమిషాలకి ఆపిల్ చేసే అవకాశం ఇవ్వకుండా రిటర్నింగ్ అధికారి హన్మంతు నాయక్ సరిత పేరును తొలగిస్తూ ఒక్కరి నామినేషన్ ఆమోదించారని అన్నారు. అలాగే పేరపల్లలో 2వ వార్డు లో ను అధికారులు అదే పని చేశారని అన్నారు.దీంతో అధికారులపై అధికార పార్టీ నాయకుల వత్తిడి స్పష్టంగా కనిపిస్తుంది అని అన్నారు. ఎన్నికలపై ప్రజలపై విశ్వాసం లేనప్పుడు ఎన్నికలు ఎందుకు నిర్వహిస్తారని ఏకపక్షంగా సర్పంచులు వార్డు సభ్యులను ప్రకటించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని అధి కాంగ్రెస్ పార్టీ కి మొదటి నుంచి అలవాటేనని విమర్శించారు.కానీ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు సజావుగా జరగాలని అన్నారు.అభ్యర్థుల నామినేషన్ అక్రమంగా తిరస్కరించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని వారిని పోటీలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని లేకపోతే హై కోర్టును ఆశ్రయిస్తామని అన్నారు.





## వలస సుభాష్ చంద్ర బోస్‌కు ఘన సన్మానం

**హుస్నాబాద్ డిసెంబర్ 5 జనం సాక్షి**
:అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవం సందర్భంగా బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు, ప్రముఖ స్వచ్ఛంద సేవకుడు వలస సుభాష్ చంద్ర బోస్ గారిని తెలంగాణ యూత్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది, ప్రముఖ సంఘ సేవకులు ముదిగంటి విష్ణువర్ధన్ రెడ్డి హైదరాబాదులోని కొంపెల్లి ప్రాంతంలోని విష్ణు సదన్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన విష్ణువర్ధన్ రెడ్డి “మానవసేవయే మాధవసేవ” అనే భావనతో రెండు దశాబ్దాలుగా వలస సుభాష్ చంద్ర బోస్ ప్రజాసేవకు అంకితమై పనిచేస్తున్నారని అభినందించారు. వలస సుభాష్ చంద్ర బోస్ చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక

**ఆహ్వానించిన సుహాసిని రెడ్డి ఆంజనేయులు గౌడ్**



**శివ్వంపేట డిసెంబర్ 5 జనంసాక్షి:**
తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్ర మాలతో ఈ ప్రభుత్వం జన రంజకమైన పాలన అందిస్తుందని ప్రజలు విశ్వసిస్తున్నారు కనుకనే చాలామంది కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డిలు పేర్కొన్నారు. మండల పరిధిలోని రత్నాపూర్, పిల్లుట్ల గ్రామాలకు చెందిన కొందరు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శు క్రవారం మండల కేంద్రమైన శివంపేట గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ నివాసంలో, సుహాసిని రెడ్డి, ఆంజ నేయులు గౌడ్‌ల సమక్షంలో వారు కాంగ్రెస్ పార్టీ లోకి చేరడం జరిగింది. ఈ సందర్భం గా వారు సాధారంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారందరికీ పార్టీ కండువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. ఈ కారణంగానే బీఆర్ఎస్ నుంచి ఆ పార్టీ క్యాడర్ అంత కాంగ్రెస్ వైపు పయనిస్తున్నా రన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు కొత్తగా చేరిన నాయకులు, కార్యకర్తలు కంకణం కట్టుకొని పని చేయాలని విజ్ఞప్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్, బందారి గంగాధర్, శివగౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## పందిల్ల సర్పంచ్ అభ్యర్థిగా వెల్దండి సంతోష్ నామినేషన్

**హుస్నాబాద్ డిసెంబర్ 5 జనం సాక్షి :**
స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా పందిల్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా యువ నాయకుడు వెల్దండి సంతోష్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన నామినేషన్ ర్యాలీలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, బీజేపీ నాయకులతో కలిసి పాల్గొని సంతోష్‌కు మద్దతు తెలిపారు. గ్రామ అభివృద్ధికి కృషి చేసే సత్తా ఉన్న నాయకుడిని ప్రజలు గెలిపించాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమైందని, సంతోష్ సొంత నిధులతో విద్య, వైద్యం, మౌలిక వసతుల మెరుగుదలకు కృషి చేస్తూ నూతన ఒరవడిని సృష్టించారని శంకర్ బాబు పేర్కొన్నారు. గ్రామ ప్రజలు సంతోష్‌ను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సంఘ్ నియోజకవర్గ ఇంచార్జి కవ్వ వేణుగోపాల్ రెడ్డి, హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు బోడిగే వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శి వడ్డెపల్లి లక్ష్మయ్య, సీనియర్ నాయకులు బొనగిరి రవి, వరియోగుల అనంతస్వామి, ఆశాడపు శ్రీనివాస్, మహిళా మోర్చా నాయకురాలు సుదగోని చిన్మాయి, స్థానిక నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# చివరిరోజు అట్టహాసంగా నామినేషన్ల పర్వం

## జనసందడిగా నామినేషన్ల కేంద్రాలు





**న్యాల్ కల్, డిసెంబర్ 05, (జనం సాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చివరి రోజు నామినేషన్ల పర్వం అట్టహాసంగా, ఉల్లాసంగా కొనసాగింది. మండలంలోని న్యాల్ కల్, మిర్జాపూర్ (బి), చాల్కి, మామిడిగి, గుంజేటి గ్రామాల్లోని నామినేషన్ కేంద్రాల్లో.. గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులుగా నామినేషన్ వేసేందుకు అభ్యర్థులు అధిక సంఖ్యలో తరలిరావడంతో శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు మండలంలోని నామినేషన్ కేంద్రాల ఆవరణ కోలాహలంగా, జనసందడిగా మారింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా.. చివరి విడతలో నామినేషన్ల పర్వం ఊపందుకుంది.

మండల ఎన్నికల నిర్వహణాకారిణి, ఎంపీడీఓ ఇఫత్ పర్యవేక్షణలో మండలంలో ప్రత్యేకంగా 5 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా నామినేషన్ల పర్వం కొనసాగేందుకు జహీరాబాద్ డిఎస్పి సైదా నాయక్, జహీరాబాద్ గ్రామీణ సీఐ జక్కుల హనుమంతు, స్థానిక ఎస్సై సుజిత్ పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. ప్రధానంగా న్యాల్ కల్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణ, చాల్కి ప్రధాన కూడలి, మిర్జాపూర్ (బి), గుంజేటి, మామిడిగి గ్రామాల్లోని నామినేషన్ కేంద్రాలను డిఎస్పి, సీఐ పరిశీలించారు. మండలంలోని 8 క్లస్టర్ గ్రామాల్లోని సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు 5 నామినేషన్ కేంద్రాలకు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

అధికార, విపక్ష పార్టీలకు చెందిన శ్రేణులు, పార్టీలకు చెందిన మద్దతుదారుల అభ్యర్థులు, స్వతంత్రంగా పోటీ చేసిన అభ్యర్థులు, డప్పుల దరువులు, కళాకారుల విన్యాసాలు, ఆట పాటలతో సందడి చేశారు. న్యాల్ కల్ లోని అధికార, విపక్ష పార్టీ శ్రేణులు, డప్పూర్, చినిగేపల్లి, మిర్జాపూర్ (ఎన్), రత్నాపూర్, అత్నూర్, గుంజేట్టి, గంగువార్, మెటల్ కుంట, హద్నూర్, తదితర గ్రామాలకు చెందిన సర్పంచ్, వార్డు సభ్యులు తరలివచ్చి నామినేషన్లను దాఖలు చేశారు. డప్పూర్, న్యాల్ కల్, రత్నాపూర్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు అధిక సంఖ్యలో తరలివచ్చి న్యాల్ కల్ లోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణ నుండి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నామినేషన్ దాఖలు వేసేందుకు తరలి వెళ్లారు. న్యాల్ కల్ గ్రామ సర్పంచ్ పదవి ఎస్సీ మహిళలకు రిజర్వ్ కావడంతో.. అధికార పార్టీ మద్దతుదారు ఏర్పుల గంగమ్మ, బారాస మద్దతుదారు బేగరి జ్యోతిలక్ష్మి, స్వతంత్ర అభ్యర్థినిగా బోడ సుహాసిని నామినేషన్లను దాఖలు చేశారు. పలువురు అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేసేందుకు ర్యాలీగా వెళుతుండగా.. న్యాల్ కల్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణ నుండి అంబేద్కర్ కూడలి వరకు కొంతమేరకు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. వాహనాల రాకపోకలు నిలిచిన ప్రదేశంలో డిఎస్పి అక్కడే ఉండడంతో వెను వెంటనే నిలిచిపోయిన వాహనాల రాకపోకలను కొనసాగించారు.



## నామినేషన్ కేంద్రాల పరిశీలించిన అదనపు కలెక్టర్

**న్యాల్ కల్, డిసెంబర్ 05, (జనం సాక్షి) :**

స్థానిక సంస్థల ఎన్నికలు, చివరి విడత నామినేషన్ల ప్రక్రియలో భాగంగా జిల్లా అదనపు, ట్రైనీ కలెక్టర్ ప్రతిభ శేఖర్, జహీరాబాద్ ఆర్డిఓ దేవుజా నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. జిల్లా ఎన్నికల నిర్వహణాధికారుల ఆదేశం మేరకు శుక్రవారం మండలంలోని నామినేషన్ కేంద్రాలైన న్యాల్ కల్, మిర్జాపూర్ (బి), మామిడిగి, చాల్కి కేంద్రాలను పరిశీలించారు. నామినేషన్ల ప్రక్రియ ఎలా కొనసాగుతోంది, సౌకర్యాలు ఎలా ఉన్నాయి, ఎన్నికల సంఘం నియమావళి మేరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగించాలని స్థానిక ఎన్నికల నిర్వహణాధికారులకు ఆదేశించారు. అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో తహసిల్దార్ ప్రభు, ఉప తహసిల్దార్ రాజిరెడ్డి, ఆర్ ఐ శ్యామ్ రావు, తదితరులు ఉన్నారు.

## న్యాల్ కల్‌లో స్వతంత్ర అభ్యర్థి పోటీ



**న్యాల్ కల్, డిసెంబర్ 05, (జనం సాక్షి) :**

15 వార్డు సభ్యులు గల మండల కేంద్రం న్యాల్ కల్‌లో సర్పంచ్ పదవి కోసం స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ దాఖలు చేశారు. న్యాల్ కల్ ఎస్సీ మహిళకు రిజర్వు కావడంతో.. స్వతంత్ర అభ్యర్థిగా శుక్రవారం నామినేషన్ల చివరి రోజు బోడ సుహాసిని నామినేషన్ దాఖలు చేశారు. అధికార పార్టీ మద్దతు దారులిగా ఏర్పుల గంగమ్మ, విపక్ష పార్టీ మద్దతు దారులిగా బేగరి జ్యోతిలక్ష్మి సర్పంచ్ పదవి కోసం దాఖలు చేశారు.

# కాంగ్రెస్‌కు జై కొట్టిన జయన్న తిరుమలాపురం యువత

**బిఆరెస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన 45 మంది యువకులు - సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి**



**వనపర్తి బ్యూరో డిసెంబర్ 5 జనంసాక్షి**

గోపాల్పేట మండలం జయన్న తిరుమలపురం గ్రామానికి చెందిన 45 మంది యువకులు , మెకానిక్ రాములు ఆధ్వర్యంలో శుక్రవారం బిఆరెస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

వీరికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా బిఆరెస్ పాలనలో యువకులు తీవ్రంగా నష్టపోయామ న్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అనిరుద్యోగులకు ప్రభుత్వ పరమైన ప్రైవేట్ పరమైన ఎన్నో ఉపాధి అవకా శాలు కల్పిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పథకాలకు పనితీరుకు ఆకర్షితులమై నేడు ఎమ్మెల్యే మేఘారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఏకమైన మున్ననూర్**

**నామినేషన్ ఉపసంహరించుకొని కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆరెస్ అభ్యర్థి**

**ఏకగ్రీవమైన 6వ వార్డు అభ్యర్థి**

కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న గ్రామ యువకులు గోపాల్పేట మండలం మున్ననూర్ గ్రామం, కాంగ్రెస్ పార్టీ పక్షాన ఏకమైంది.గ్రామ బిఆరెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కుమారుడు వంగూరు స్వామి, తన సర్పంచ్ నామినేషన్ను ఉపసంహరించుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈయన వెంట గ్రామ యువకులు 20 మంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.వీరికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరపున ఏకగ్రీవమైన 6 వ వార్డు సభ్యుడు సోడే నరసింహను ఎమ్మెల్యే గారు శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం మండల అధ్యక్షులు సత్యం, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధీర మల్లు యాదవ్, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, రాజు, వెంకట్రామిరెడ్డి, కే రాములు, కే చంద్రయ్య, స్వామి, సురేష్, శివశంకర్ గౌడ్,బాలపీరు, రాజేశ్వర్ రెడ్డి, నరసింహ, హరీష్, మధు,కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# గోపులారం అంగన్వాడి కేంద్రం ఆకస్మిక తనిఖీ

**- తహసిల్దార్ బి.అశోక్**

**కొండాపూర్ డిసెంబర్ :5 (జనం సాక్షి)**

చేర్ల గోపులారం అంగన్వాడి సెంటర్‌ను తహసిల్దార్ బి.అశోక్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలు, ప్రాథమిక విద్య బోధన పద్ధతులు, పాఠ్యప్రణాళిక అమలు, టీచింగ్-లెర్నింగ్ మెటీరియల్ తదితర వాటిని ఆయన పరిశీలించారు. చార్ట్‌లో ఉన్న బొమ్మలు, ఆకారాలు, రంగులు వంటి విషయాలను ప్రశ్నించగా పిల్లలు వెంటనే సరైన సమాధానాలు చెప్పడం చూసి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లలు చురుకుదనం, అభ్యసన పట్ల ఆసక్తి చూపుతున్న తీరు ప్రశంసనీయం అని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రం లోపల, బయట పరిశుభ్రత, వాతావరణం మెరుగ్గా ఉన్నాయని, ప్రైవేట్ పాఠశాలలకు తీసిపోకుండా అంగన్వాడి కేంద్రాలు నడుస్తున్నాయన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలు, పోషకాహారం, విద్యా వనరులను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అంగన్వాడి టీచర్ అనసూయ, ఆయా వర్కర్ నిరూప, అంగన్వాడి చిన్నారులు పాల్గొన్నారు.



# 106 మొబైల్ ఫోన్లు రికవరీ బాధితులకు అందజేత

## జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**నారాయణపేట జిల్లా బ్యూరో డిసెంబర్ 5(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా వ్యాప్తంగా మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు గత మూడు నెలల్లో సిఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసిన 106 మొబైల్ ఫోన్లను శుక్రవారం రోజు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఎస్పీ కార్యాలయంలోనీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో బాధితులకు తిరిగి అందజేశారు. రికవరీ చేసిన మొబైల్ ఫోన్ల మొత్తం విలువ సుమారు 16 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సిఈఐఆర్ పోర్టల్ లోగానీ, దగ్గరలోని పోలీస్ స్టేషన్‌లోగానీ వెంటనే ఫిర్యాదు చేయాలి అని తెలిపారు. మొబైల్ దొంగతనం చేసిన వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. చాలా వరకు దొంగతనమైన మొబైల్ ఫోన్లు నేర కార్యకలాపాలకు దుర్వినియోగం




అయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అనుమానాస్పదంగా పాత/సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్లు కొనరాదు అని సూచించారు. తమ వ్యక్తిగత మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలి అన్నారు. దొంగతనానికి గురైన సెల్ఫోన్లు పట్టుకునే బాధ్యత పోలీసులది అని వాటిని తప్పనిసరిగా పట్టుకోవడం జరుగుతుందని, నేరస్తులను గుర్తించి కేసులు నమోదు చేస్తామని తెలిపారు. జిల్లాలోని ఐటి కోర్ పోలీసులు ఆధునాతన టెక్నాలజీ సాయంతో మొబైల్ ఫోన్ల ట్రేస్ చేసి మొత్తం 106 ఫోన్లు రికవర్ చేయడంలో కీలక పాత్ర పోషించారు. వారి కృషిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డిఎస్పిలు ఎన్. లింగయ్య, మహేష్, సిఐలు శివశంకర్, రాజేందర్ రెడ్డి, రామ్ లాల్, సైదులు, ఐటి కోర్ ఎస్ఐ సురేష్, ఇతర ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

**టేక్మాల్, డిసెంబర్ 5 (జనం సాక్షి)**
టేక్మాల్ మేజర్ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తిమ్మిరి సుధాకర్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. మంత్రి దామోదర రాజనర్సింహ ఆశీస్సులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి గ్రామ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు నిమ్మ రమేష్, మాన్ కిషన్, మజర్, కిషోర్, అనిల్, పాపయ్య, సాగర్, రాజు, శివ గౌడ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సదాశివపేట డిసెంబర్5(జనం సాక్షి)**
మండల పరిధి నందికంది గ్రామంలో పంచాయతీ ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కుందెన కమలమ్మ కు మద్దతుగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గ్రామంలో పర్యటించి ప్రజలను ప్రత్యక్షంగా పలకరించి పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ కుందేన రాజు, మాజీ ఎంపీటీసీలు పేట జయశ్రీ శ్రీనివాస్,సునీత సుధాకర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, వెల్టూర్ మాజీ సర్పంచ్ పబ్బాతి లక్ష్మారెడ్డి, గ్రామ మాజీ ఉప సర్పంచ్ సునీల్ ,గ్రామ నాయకులు వర్కల రాజు, రాజేందర్, కాంతారావు, వీరేశం, పాండు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొడ్మట్ పల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా



**టేక్మాల్, డిసెంబర్ 5 (జనం సాక్షి)**
టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మట్ పల్లి కాంగ్రెస్ బలపరిచిన గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి తలారి అవినాష్ కుమార్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. మంత్రి దామోదర రాజనర్సింహ ఆశీస్సులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి గ్రామ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## నా నామినేషన్ తిరస్కరణ అక్రమం

**నన్ను పోటీలో కొనసాగించాలి**
**ఎన్నికల అధికారి పై చర్యలు తీసుకోవాలి**
**కలెక్టర్ కు సరిత ఫిర్యాదు**


**నారాయణపేట డిసెంబర్ 5(జనం సాక్షి):**
తన నామినేషన్ తిరస్కరణ అక్రమమని తనను పోటీలో కొనసాగించాలని అక్రమంగా తన నామినేషన్ తిరస్కరించిన ఎన్నికల అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం నారాయణపేట మండలం లింగంపల్లి సరిత జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.న్యాయవాదులు రఘువీర్ యాదవ్,నందు నామాజి తో కలిసి కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.లింగంపల్లి పంచాయితీ సర్పంచ్ పదవికి భాగ్య,సరిత మిము ఇద్దరం నామినేషన్ దాఖలు చేశామని పరిశీలనలో నామినేషన్లు సరిగానే ఉన్నాయని ఫాం 6 ను నోటీసు బోర్డుపై ఎన్నికల అధికారి హన్మంతు నాయక్ ప్రకటించారని పేర్కొన్నారు.కానీ 4 తేదీన సాయంత్రం సమయం ముగిశాక 5.30గంటలకు నీ నామినేషన్ తిరస్కరించామని సమాచారం ఇవ్వడం ఎంత వరకు సమంజసం అని అన్నారు.కనీసం ఆపిల్ చేసే అవకాశం ఇవ్వకుండా రిటర్నింగ్ అధికారి హన్మంతు నాయక్ పోటీకి దూరం చేయాలనీ చూస్తున్నారని తెలిపారు.హన్మంతు నాయక్ పై చర్యలు తీసుకోవాలని తనను ఎన్నికల్లో కొనసాగే అవకాశం ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు.

## నేడు రెండో విడత గుర్తులు కేటాయింపు

**మల్దకల్ డిసెంబర్ 5 (జనంసాక్షి)**
మండలంలోని రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ శనివారము మూడు గంటలకు పూర్తవుతుంది. నాలుగు గంటలకు బరిలో ఉండితుది అభ్యర్థులను గుర్తులతో కలిపి ప్రకటిస్తారు. గుర్తులపూర్తిగా తెలుగు అక్షర క్రమం ఆధారంగా ఉంటుంది. ఆ పేరులోని మొదటి అక్షరం ఆధారంగానే గుర్తులు కేటాయిస్తారు. (ఉదాహరణకు అనందం పేరు ఉన్న వారికి తొలి గుర్తు, ఇల్లూరి రెండవ గుర్తు) ఉంటుంది. నలుగురు పోటీ పడితే వరుసగా నాలుగు గుర్తులు కేటాయిస్తారు. పోలింగ్ చిట్టిలో అభ్యర్థి పేరు లేకుండా గుర్తులు మాత్రమే ముద్రించి ఉంటాయి. ఎన్నికల అధికారి ఇచ్చిన స్వస్తిక్ తో ఆ గుర్తుపై ముద్రవేయాల్సి ఉంటుంది.



| | | |
|---|---|---|
| 1 | Ring | |
| 2 | Scissors | |
| 3 | Bat | |
| 4 | Football | |
| 5 | Lady Purse | |
| 6 | T.V. Remote | |
| 7 | Tooth Paste | |
| 8 | Spanner | |



Annexure -II
List of Free Symbols for the Post of Ward Member, Gram Panchayat

| S. No. | Name of Symbol | Symbol |
|---|---|---|
| 1 | Frock | |
| 2 | Gas Stove | |
| 3 | Stool | |
| 4 | Gas Cylinder | |
| 5 | Almairah | |
| 6 | Whistle | |

## తూప్రాన్ డివిజన్‌లో భాగంగా రూ.36 లక్షల నగదు స్వాధీనం

**తూప్రాన్ డిసెంబర్ 5 (జనం సాక్షి)**
గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్న నేపథ్యంలో తూప్రాన్ డివిజన్ పరిధిల వారం రోజులలో మనోహరాబాద్, తూప్రాన్ మండలాలలో ఎలాంటి ఆధార పత్రాలు లేకుండా తరలిస్తున్న మొత్తం దాదాపు రూ.36 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం లో రిటర్నింగ్ ఆఫీసర్ల ఏఆర్ఓ లతో సమావేశం నిర్వహించి జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, పోలింగ్ స్టేషన్ల ఏర్పాట్లు, పోలింగ్ మెటీరియల్ భద్రత, పోలీసు బందోబస్తు, రిసీవింగ్ , డిస్పాచ్ సెంటర్ల నిర్వహణపై వివరించారు. అధికారులు ఎం సి సి నిబంధనలు ఖచ్చితంగా పాటించి, ఎలాంటి ఉల్లంఘనలకు అవకాశం ఇవ్వకుండా చూడాలని ఆదేశించారు.
పోలింగ్ స్టేషన్లలో సౌకర్యాలు, , క్యూలైన్ మేనేజ్‌మెంట్, సహాయక డెస్క్‌లు, వృద్ధులు మరియు దివ్యాంగులకు తగిన సదుపాయాలు అందుబాటులో ఉండేటట్టు చూడాలని ఆదేశించారు.
ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా జరిగేందుకు అధికారులు సమన్వయం తో పనిచేయాలని, ఓటర్లు ఎలాంటి ఒత్తిడులు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా వాతావరణం కల్పించడం తమ ప్రధాన బాధ్యత అని ఆర్డిఓ , జయ చంద్రా రెడ్డి పేర్కొన్నారు.



# విజయవంతమైన మెగా రక్తదాన శిబిరం




**అమరచింత ఆత్మకూర్ జనం సాక్షి డిసెంబర్ 5**
శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఎంవి రామన్ హైస్కూల్‌లో గురువారం నిర్వహించిన. మేఘ రక్తదాన శిబిరం విజయవంతమైనట్లు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబ్ నగర్ జిల్లా చైర్మన్ నటరాజ్ విలేకరులకు తెలిపారు. ఎం.వి.రామన్ పాఠశాల చైర్మన్ డాక్టర్ మొగిలి శ్రీధర్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని. పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన మేఘ రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా యువతి యువకులు పాల్గొన్నారని ఆయన తెలిపారు.

ఈ శిబిరంలో 150 మంది మహిళలు యువకులు రక్తదాతలుగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చారని ఆయన తెలిపారు. శ్రీధర్ గౌడ్ జన్మదిన పురస్కరించుకొని ఆత్మకూర్ అమరచింత చిన్నచింతకుంట నర్వ మదనాపురం కొత్తకోట గద్వాల మండలాల మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు అభిమానులు శ్రీధర్ గౌడ్‌కు శాలువా పూలమాలతో సన్మానించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరంతోపాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని తమపై అభిమానంతో స్వచ్ఛందంగా యువకులు మహిళలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొనడం అభినందనీయమన్నారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న . ప్రతి ఒక్కరికి శ్రీధర్ గౌడ్ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.రామన్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆన్రీసి శ్రీధర్ గౌడ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబ్నగర్ చైర్మన్ నటరాజ్ వనపర్తి జిల్లా వైస్ చైర్మన్ కలంపాష పాఠశాల ఉపాధ్యాయ బృందం మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల రాజకీయ నాయకులు పట్టణ ప్రముఖులు అయ్యప్ప స్వామి భక్తులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి దామోదర్ పుట్టినరోజు వేడుకలు





**రాయికోడు, డిసెంబర్ 5,(జనం సాక్షి)**
రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పుట్టినరోజు వేడుకలను మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాయకోడు లో శుక్రవారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ వేడుకలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సిద్ధన పాటిల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింహులు ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మంత్రి దామోదర్ వారి కూతురు త్రిష మణి కంఠలు 100 సంవత్సరాల పాటు జరుపుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బసవరాజ్ పటేల్,సి డి సి మాజీ చైర్మన్ శశికాంత్ పాటిల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్, వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విదర్శన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఏ ప్రభాకర్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్, వీరేశం, స్వామి దాస్, కాజా పటేల్, పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**జోగిపేటలో మంత్రి దామోదర్ జన్మదిన వేడుకలు**

**- ఆసుపత్రి సిబ్బందికి చీరలు పేదలకు రగ్గుల పంపిణీ**

**జోగిపేట డిసెంబర్ 5 (జనం సాక్షి )**
ఆందోల్ నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట పట్టణంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఆయన కూతురు రాజనర్సింహ ఫౌండేషన్ చైర్మన్ త్రిష మణికంఠ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా మహిళ విభాగం నాయకురాలు మంజుల గౌడ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. వైద్య శాఖ పరిధిలోని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్, సిబ్బందితో కలిసి కేక్ ను కట్ చేశారు. దామోదర్, ఆయన కూతురు త్రిష జన్మదినం సందర్భంగా ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బందికి చీరలను పంపిణీ ని చేశారు. అనంతరం పట్టణంలోని నిరుపెదలకు రగ్గులను పంపిణి చేసి, వారిపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మంజు గౌడ్ మాట్లాడుతూ... వైద్య శాఖ మంత్రిగా దామోదర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత బయట పురుషుల మీద వైద్య శాఖలో పెను మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులపై పూర్తి భరోసా కలిగిందన్నారు. ఆరోగ్యశ్రీ భీమా పథకం కింద రూ.5 లక్షలు ఉండగా, దీనిని రూ.10 లక్షల వరకు వైద్యం చేసుకునేందుకు మంత్రి దామోదర్ అవకాశం కల్పించారన్నారు. గత టిఆర్ఎస్ పాలనలో ఆందోల్ నియోజకవర్గం అభివృద్ధి కుంటుపడిందని, అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మంత్రి దామోదర్ చొరవతో సుమారుగా రూ. 600 కోట్ల అభివృద్ధి పనులు కొనసాగడం హర్షనీయమన్నారు. అనంతరం ఆమె మంత్రిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె వెంట మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు వెంట ఉన్నారు.

# హోంగార్డులకు క్రీడా పోటీలు బిరియాజ్ హుల్



**నారాయణపేట డిసెంబర్ 5(జనం సాక్షి):**
హోంగార్డ్స్ రైజింగ్ డే సందర్భంగా నారాయణపేట జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో హోంగార్డుల శారీరక దృఢత్వం, టీమ్ స్పిరిట్ పెంపు, వారి సేవలను గుర్తించే ఉద్దేశ్యంతో శుక్రవారం క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు, ఈ కార్యక్రమాన్ని అదనపు ఎస్పీ ఎం.డి. రియాజ్ హుల్ హక్ పర్యవేక్షించారు. జిల్లా పరిధిలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా పోటీల్లో తమ ప్రతిభను కనబరిచారు. విధి నిర్వహణ సామర్థ్యాల పెరుగుదలకు ఎంతగానో దోహదం చేస్తాయని ఈ అదనపు ఎస్పీ ఎం.డి. రియాజ్ హుల్ హక్ పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ప్రతి హోంగార్డ్ పాత్ర ఎంతో కీలకమని, రైజింగ్ డే సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వారి సేవలను గుర్తించడమేనని అన్నారు.ప్రతి విభాగంలో గెలుపొందిన విజేతలకు రైజింగ్ డే రోజు ఎస్పీ గారి చే ప్రత్యేక బహుమతులు అందజేయబడతాయి.
కార్యక్రమంలో అర్ ఎస్సై లు శివశంకర్, మద్దయ్య, హోంగార్డ్స్ పాల్గొన్నారు.



# నామినేషన్ కేంద్రాల తనిఖీ

**వెల్దుర్తి :** మండలంలో మూడోదశ నామినేషన్ నేటితో ముగిస్తున్న సందర్భంగా నామినేషన్ కేంద్రాలను తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి పరిశీలించారు. అనంతర ఆయన మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాలలో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. నామి మేషన్ కేంద్రాల దగ్గర ఎక్కువమంది గుమ్మి కూడకుండా చూడాలని ఆయన అన్నారు. నామినేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన తెలిపారు. ఈనెల 17 వ తేదీన ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం ఒంటె వరకు ఎన్నికల నిర్వహించడం జరుగుతుంది, అలాగే సాయంత్రం సమయంలో ఫలితాలను వెల్లడిస్తామన్నారు. ఆయన తెలిపారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం


**- టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**



**సదాశివపేట డిసెంబర్ 5(జనం సాక్షి)**
గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల మౌలికల సదుపాయాల సంస్థ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధి నంది కంది గ్రామంలో పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రాచర్ల స్రవంతి విజయభాస్కర్ రెడ్డి కు మద్దతుగా నిర్మలా జగ్గారెడ్డి గ్రామంలో పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఇచ్చిన హామీలను నెరవేర్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచులను గెలిపించడం ద్వారా గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చని, ముఖ్యంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, నాయకులు చింటూ గౌడ్, సంజీవరావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో రేపు కాంగ్రెస్ పార్టీ ప్రెస్ మీట్

**హుస్నాబాద్, డిసెంబర్ 5 జనం సాక్షి:**



హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ, పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 11 గంటలకు ఒక ముఖ్యమైన ప్రెస్ మీట్ నిర్వహించబో తున్నట్లు పార్టీ నేతలు తెలిపారు. తాజా రాజకీయ పరిణామాలు, ప్రజా సమస్యలు, పార్టీ కార్యక్రమాలు వంటి పలు అంశాలపై ఈ ప్రెస్ మీట్‌లో కాంగ్రెస్ నాయకులు మీడియాతో మాట్లాడనున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, హుస్నాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు, హుస్నాబాద్ ఎల్లమ్మ గుడి డైరెక్టర్స్, కాంగ్రెస్ యూత్ నాయకులు హాజరుకావాలని పార్టీ శాఖలు కోరాయి. ప్రెస్ మీట్‌ను హుస్నాబాద్‌లోని చిత్తారి రవీందర్ ఇంటి వద్ద నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.



## అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన

**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 05 :**
చేర్యాల మండలం వీరన్నపేట అంగన్వాడీ 2వ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ తేలు అరుణ సమక్షంలో శుక్రవారం రోజు చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. అనంతరం చిన్నారుల తల్లిదండ్రులతో చిన్నారులకు ఇష్టపడే విధంగా బొమ్మలను తయారు కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా అంగన్వాడి టీచర్ అరుణ మాట్లాడుతూ పిల్లలకు మొదటి ఆరు నెలల పాటు తల్లిపాల ప్రాముఖ్యత ఇవ్వాలి, 6 నెలలు నిండిన తర్వాత అనుబంధ ఆహార అవసరం పై తల్లులకు అవగహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన ఏసిపి

నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో,నామినేషన్ ప్రక్రియను గురించి తెలుసుకొని,పోలీస్ సిబ్బంది కి నామినేషన్ సెంటర్ దగ్గరలో 100మీ.ల లోపు నిషేధిత ఉత్తర్వులు అమలులో ఉంటాయని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కోహెడ ఎస్సై అభిలాష్ కానిస్టేబుల్ కొమురయ్య ,మురళి తదితరులు న్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు హుస్నాబాద్ యువకులు

**హుస్నాబాద్ డిసెంబర్ 5 జనం సాక్షి :** ఈ నెల 5 వ తేదీ నుండి 7 వ తేదీ వరకు మహబూబ్ నగర్ లో జరుగుతున్న 51 వ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలుర కబడ్డీ పోటీలలో హుస్నాబాద్ యువకులు గడిపే సిద్ధూ, నన్నే సాయి ప్రణయ్, గుళ్ళ రణిల్, గుళ్ళ అభిలాష్ పాల్గొంటున్నట్లు కోచ్ మడక కృష్ణ తెలిపారు. వీరు సిద్దిపేట జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో చూపిన ప్రతిభను గుర్తించి సిద్దిపేట జిల్లా జట్టుకు ఎంపిక చచేసినట్లు సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ శివ కుమార్ తెలియజేశారు. వీరి ఎంపిక పట్ల రాష్ట్ర రోడ్ రవాణా మరియు బి సి వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు సిద్దిపేట జిల్లా గ్రంథాలయం చైర్మన్ కేడేమ్ లింగమూర్తి గారు డి వై ఎస్ ఓ జంగపల్లి బివెంకట నర్సయ్య కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు సంతోష్ గుప్త , అంతర్జాతీయ క్రీడాకారుడు గంగాదరీ మల్లేష్ , సీనియర్ క్రీడాకారులు గద్దల రమేష్ , పిడి ఆర్ శ్రీనివాస్ క్రీడాకారులను అభినందించారు

## గణిత నమూనా .. ఆరోగ్య విభాగంలో సైన్స్ ఫెయిర్‌లో బహుమతులు

**పాపన్నపేట, డిసెంబర్ 5 (జనంసాక్షి) :**
మెదక్ జిల్లా కేంద్రం లోని వెస్లీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా సైన్స్ ఫెయిర్ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. పాపన్నపేట ఉన్నత పాఠశాల నుండి నాలుగు ఎగ్జిబిట్లు ప్రదర్శించగా రెండు బహుమతులను గెలుపొందింది. సృజనాత్మక గణిత నమూనా జూనియర్ విభాగంలో వై.అభిలాష్ జిల్లా స్థాయిలో రెండవ బహుమతి దక్కించుకోగా గైడ్ టీచరుగా ఎస్.రవికాంత్.. హెల్త్ అండ్ హైజిన్ సీనియర్ విభాగంలో జిల్లా స్థాయిలో ఎం.దీక్షిత రెండవ బహుమతి దక్కించుకోగా గైడ్ టీచరుగా ఇందిరా వ్యవహరించారు. జిల్లా స్థాయిలో రెండు బహుమతులు దక్కించుకోవడం పట్ల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ ను ఉపాధ్యాయ బృందం,గ్రామ ప్రజలు అభినందించారు.



# భద్రత మీ హక్కు, అవగాహన మా బాధ్యత

### గద్వాల భరోసా సెంటర్

**గద్వాల నడిగడ్డ,డిసెంబర్ 5 (జనం సాక్షి)**
జోగుళాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు భరోసా సిబ్బంది మార్లబీడులోని కేజీబీవీ పాఠశాలలో , కొండాపూర్ లోని మండల పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థినిల భద్రత, మహిళా రక్షణ, డిజిటల్ చైతన్యం వంటి కీలక అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు,పిల్లలు ఎదుర్కొనే శారీరక, మానసిక,డిజిటల్ ప్రమాదాలపై స్పష్టమైన అవగాహన కల్పిస్తూ, భరోసా సేవల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. పిల్లల రక్షణకు శక్తివంతమైన కవచంగా ఉన్న ఫోక్సో చట్టంలోని ముఖ్యాంశాలను సులభంగా అర్థమయ్యే రీతిలో చెప్పి,లైంగిక దుర్వినియోగం, వేధింపులు,ట్రాఫికింగ్‌పై ఈ చట్టం ఎలా కఠి న శిక్షలు విధిస్తుందో వివరించారు. బాధితుల రక్షణ, గోప్యత పరిరక్షణతో పాటు వేగవంతంగా న్యాయం అందించే విధానాలు కూడా తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మధ్య తేడాలు ఉదాహరణలతో వివరించడంతో పాటు, అనుచిత ప్రవర్తన ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. విద్యార్థులు లక్ష్యం పెట్టుకుని చదువుకొని మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని, ప్రత్యేకంగా బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ ఎంత ముఖ్యమో వివరించారు. భరోసా సెంటర్ అందించే చట్టపరమైన సహాయం, కౌన్సెలింగ్, వైద్య సహాయం,పోలీసు రక్షణ, అత్యవసర



మద్దతు వంటి సేవలు ఒకే చోట అందుబాటులో ఉంటాయని వివరించారు. అత్యవసర సేవలలో డయల్ 100 పోలీస్ హెల్ప్‌లైన్, 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్లను విద్యార్థులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భరోసా కేంద్రం సిబ్బంది శ్వేత,కవిత,మార్లబీడు కేజీబీవి పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రాధమ్మ, టీచర్లు, కొండాపూర్ హైస్కూల్ హెడ్మాస్టర్ శంకర్, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ చెక్ అందజేత

**- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్**

**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 05 :** చేర్యాల మండలం కేంద్రానికి చెందిన వెలుగుల శ్రీకాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు, ఈ ప్రమాదంలో శ్రీకాంత్ కుడి చెయ్యి తీవ్ర గాయనికి గురైన సంద ర్భంలో ఆపరేషన్ నిమిత్తం పెద్దమొత్తంలో డబ్బులు అవసరం కాగా ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ దృష్టికి తీసువెళ్ళగా వారు వెంటనే స్పందించి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి తెలియజేయగా వారు స్పందించి ఎల్ఓసి సీఎం ఆర్ఎఫ్ ద్వారా 1,00,000 రూ (లక్ష రూపాయలు మంజూరు చేయిం చారు. మంజూరు పత్రాన్ని బాధితుడు వెలుగల శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజే శారు. సందర్భంగా బాధిత కుటుంబ సభ్యు లు మాట్లాడుతూ.. ఎల్ఓసి మంజూరు చేయించిన నాగపురి కిరణ్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నామినేషన్ వేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పుష్పావతి



**చిన్నంబావి డిసెంబర్ 5 జనం సాక్షి**
చిన్నంబావి మండల కేంద్రంలోని బెక్కెం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూర్పుంటి పుష్పావతి నామినేషన్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జూపల్లి అరుణ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ అభ్యర్థిగా హేమలత నామినేషన్



**జడ్చర్ల, డిసెంబర్ 5 (జనంసాక్షి):**
మండల పరిధిలోని నస్రుల్లాబాద్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ బలపరి చిన పాలకొండ హేమలత 2 సెట్ల నామి నేషన్ దాఖలు చేశారు. శుక్రవారం గ్రామ స్తులు, పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీగా వెళ్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నామి నేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భ ంగా ఆమె మాట్లాడుతూ ఎంబీఏ చదువుకున్న మహిళగా తనకు గ్రామస్తులు సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, గ్రామంలో అందరిని కలుపుకొని మౌలికవసతులు కల్పిస్తానని, గ్రామంలోని మహిళలు పొదుపు సంఘాల ద్వారా ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తాన న్నారు. మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య, నసురుల్లాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ సత్యవతి, మాజీ సర్పంచ్ ప్రణీల్ చందర్, మాజీ డిప్యూటీ సర్పంచ్ మునావర్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రఘుపతి రెడ్డి, కరాటే శ్రీను, మాసయ్య, నవీన్ సాగర్, అరుణ్ పాల్గొన్నారు.

## ఖిల్లాలో జోరుగా భాజపా అభ్యర్థి ప్రచారం

**ఖిల్లా ఘనపురం, 05, డిసెంబర్, (జనం సాక్షి ):**
ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో ఎన్నికల కొలహాలం మొదలైంది భాజపా అభ్యర్థి యువ నాయకురాలు సిరిసాల కృష్ణవేణి వైపే గ్రామ ప్రజల చూస్తున్నారు. శు క్రవారం ఇంటింటి ప్రచారం లో భాగంగా



స్థానిక కుమ్మరి విధి కాలనీ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ లు చేసి అక్కడి నుండి 04,05, 10,11,13, వార్డు లలో కార్యకర్తలతో జోరుగా ప్రచారం మొదలు పెట్టారు. గ్రామస్థులకు నుండి అనూహ్యమైన స్పందన లభిస్తుంది, అనంతరం భాజపా అభ్యర్థి కృష్ణవేణి విలేకరులతో మాట్లాడుతు స్థానిక సర్పంచ్ ఎన్నికల బరిలో నన్ను బలపరచిన భాజపా పార్టీకి రుణపడి ఉంటానని గ్రామ ప్రజలు మీ అమూల్యమైన ఓటు ను బ్యాటు గుర్తుకే ఓటు వేసి నన్ను అశ్విరాధించాలని గ్రామ అభివృద్ధికీ నిబత్తతో పని చేస్తానని కావున గ్రామ ప్రజలు మీ ఓటు వృధా చేయకుండ బ్యాటు గుర్తుకే ఓటు వేసి నాకు సంపూర్ణ మద్దత్తు తెలపాలని కోరారు ఆమె వెంట భాజపా నాయకులు మండల అధ్యక్షులు బుచ్చి బాబు గౌడ్, సిరి సాల సాయి నాథ్ విక్రమ్, ఆశన్న, శివశంకర్, శ్రీరాములు,మహిళలు యువనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెండి కడియం బౌకరణ

**మక్తల్, డిసెంబర్ 05 (జనంసాక్షి)**
పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం సాయంత్రం నిర్వహించిన పాలవుట్ల కార్యక్రమంలో ఉట్టిని కొట్టిన వ్యక్తితో పాటు దాసరి వారందరికీ ఘనంగా సన్మానించి పాలవుట్లుకొట్టిన వ్యక్తికి ఐదు తులాల వెండి కడియాన్ని మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొత్త శ్రీనివాస్ గుప్తా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ లు వారికి బహుకరించారు. అఖిలపక్ష నాయకులు టిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, జుట్ల శంకర్, అశోక్ కుమార్ గౌడ్, ఎలిగేళ్ల బాలప్ప తదతరులు పాల్గొన్నారు



# క్రీడలు వ్యక్తిత్వాన్ని మెరుగుపరుస్తాయి

## జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**మక్తల్, డిసెంబర్ 05 (జనంసాక్షి)**

నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రెండ్లీ మెగా క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహభరితంగా ముగిసింది. ఫైనల్ మ్యాచ్ అనంతరం విజేత మక్తల్ జట్టుకు, రన్నర్ టీమ్ మరికల్ జట్టుకు క్యాష్ ప్రైజ్ తో పాటు కప్‌లను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అందజేశారు. ఈ టోర్నమెంట్లో మొత్తం జిల్లా పరిధిలోని 12 పోలీస్ స్టేషన్ల పరిధిలోని 24 యువకుల టీంలు, రెవెన్యూ, మీడియా, డాక్టర్స్, పోలీస్ టీమ్స్ పాల్గొంది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడలు మనిషిలో క్రమశిక్షణ, ఓర్పు, సహనం, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడల్లో గెలుపు-ఓటములు సహజమని, ముఖ్యంగా ఫలితాన్ని ఎలా స్వీకరిస్తామన్నదే ముఖ్యమని చెప్పారు. గెలుపు-ఓటములను సమానంగా అంగీకరించే స్పోర్ట్స్ మెన్‌షిప్ ప్రతి క్రీడాకారుడిలో అవసరమని పేర్కొన్నారు. అలాగే పోలీసు సిబ్బంది, యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా శారీరక-మానసిక ఆరోగ్యం మెరుగుపడి, ఒత్తిడి తగ్గి, స్నేహభావం పెరుగుతుందని తెలిపారు. యువత క్రీడల వైపు దృష్టి సారించాలని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు యువతను భాగస్వామ్యులను చేసుకుంటూ పనిచేస్తున్నామని ఎస్పీ తెలిపారు. "ప్రతి యువకుడు యూనిఫాం లేని పోలీస్" అని గుర్తించుకోవాలని, సమాజ శ్రేయస్సు కొరకు యువత పాటుపడాలని సూచించారు. భవిష్యత్తులో ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో ఈ క్రికెట్ టోర్నమెంట్ తప్పకుండా నిర్వహించాలని పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. విజేతలకు ప్రథమ బహుమతి ?10,000 సునందా హాస్పిటల్స్ డాక్టర్ ప్రసాద్ శెట్టి స్పాన్సర్ చేశారు. రన్నర్స్‌కు రూ.5,000, షీల్డ్ - కిడ్స్ హాస్పిటల్ డా. మధుసూదన్ రెడ్డి స్పాన్సర్ చేశారు. టోర్నీ మొత్తంలో ప్రతి రోజు క్రీడాకారులకు భోజనం అందించిన లయన్స్ క్లబ్ టీమ్ మెంబర్స్కు, స్పాన్సర్స్ చేసిన డాక్టర్స్ నీ ఎస్పీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విజయవంతంగా నిర్వహించిన ఆర్గనైజింగ్ టీమ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ యండి రియాజ్ హుల్ హక్, డీఎస్పీ లు నల్లపు లింగయ్య, మహేష్, డాక్టర్స్ ప్రసాద్ శెట్టి, మధుసూదన్ రెడ్డి, సీఐ లు శివశంకర్, రామ్ లాల్, రాజేందర్ రెడ్డి, సైదులు, ఎస్సైలు, పిఈటి రమణ, వివిధ మండలంలోని క్రీడాకారులు పాల్గొన్నారు.

# ముస్యాల ఎస్ఎస్ టీ శిబిరాన్ని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి



**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 05 :** సిద్దిపేట- జనగామ నేషనల్ హైవే రోడ్ పై ముస్యాల గ్రామం వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టి శిబిరాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి వాహనాల పరిశీలన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రిజిస్టర్ వెరిఫై చేసి, రిజిస్టర్ వెహికిల్ వచ్చిన టైమ్‌ను తప్పనిసరిగా రాయాల ని విధులు పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. వెహికల్ చెకింగ్ వీడియోస్ ను వీడియో కెమెరాలో చెక్ చేశారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు 24/7 ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలన మొత్తం వీడియో గ్రఫీ తప్పనిసరిగా చెయ్యాలని సిబ్బందిని ఆదేశించారు.

# సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నకల ఖర్చు వివరాల రిజిస్టర్ పరిశీలన చేసుకోవాలి



**ఖిల్లా ఘనపురం, 05, డిసెంబర్, (జనం సాక్షి) :** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ ఎన్నికల బరిలో ఉన్న సర్పంచు అభ్యర్థులు వార్డు మెంబరు అభ్యర్థులు అందరు వారి ఎన్నికల ఖర్చుల రిజిస్టర్ పరిశీలన తేదీలు 7, 9 వ తారీఖు లలో మండల కార్యాలయం దగ్గర ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరిశీలన చేయబడుతుంది అని ఇట్టి పరిశీలనకు ఎన్నకలా బారిలో పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రతి ఒక్కరు కూడా తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉంటుందని స్థాక గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి తేజ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

# కన్నులపండువగా రథోత్సవం

## తిమ్మప్ప గోవింద .. గోవిందా నామస్మరణతో మారుమ్రోగిన ఆదిశిలా క్షేత్రం





**మల్దకల్ డిసెంబర్ 5 (జనంసాక్షి)**

మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగింది. గురువారంరాత్రి 1గంటకు రథోత్సవం కన్నులపండువగా సాగింది. లక్షలాది మంది భక్తుల మధ్య రథోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. తిమ్మప్ప స్వామి గుడి పరిసరాలాన్నీ గోవింద.. గోవిందా నినాదాలతో మారుమ్రోగిపోయాయి. మల్దకల్ ప్రాంత ప్రజల ఇల వేల్పు, ఆరాధ్య దైవం అయిన శ్రీ తిమ్మప్ప స్వామి బ్రహ్మోత్సవాలు గత నెల 25 నుండి అత్యంత వైభవంగా ప్రారంభం అయ్యాయని 11 రోజులపాటు జరిగే ఈ జాతరలో అనేక పూజాది క్రతువులు, సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తులను అలరించబోతున్నాయని తెలియజేశారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చే భక్తుల కోసం ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.తిమ్మప్ప జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి దర్శనంచేసుకున్నారు.స్వామివారి కృపా కటాక్షాలు గద్వాల్‌జిల్లా ప్రజల మీద,తెలంగాణ ప్రజల మీద ఉండాలని, రాష్ట్ర ప్రజానీకం ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యేకు ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు,ఈవో సత్య చంద్రారెడ్డి స్వాగతం పలికారు.గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రథోత్సవం సందర్భంగా స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం రథోత్సవానికి టెంకాయలు కొట్టి పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, గడ్డం కృష్ణారెడ్డి,విక్రమ్ రెడ్డి,సత్యారెడ్డి,మాజీ ఎంపీపీ విజయ్, రాజశేఖర్, వెంకటన్న,నరేందర్ మధు,చంద్రశేఖర్ రెడ్డి, ప్రభాకర్, నర్సింలు, పరుశరాముడు,తదితరులు పాల్గొన్నారు.గద్వాల డిఎస్పి మొగిలయ్య ఆధ్వర్యంలో సిఐ టంగుటూరి శీను పర్యవేక్షణలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఊరి అభివృద్ధి కోసమే వస్తున్నా..

**- భారీ మెజారిటీతో గెలిపించండి అభివృద్ధి చేస్తా**

**- నామినేషన్ పత్రం అందజేస్తున్న సర్పంచ్ అభ్యర్థి రవళి**



**మానవపాడు డిసెంబరు 5, (జనం సాక్షి)**

జోగులంబ గద్వాల జిల్లా, ఉండవెల్లి మండల పరిధిలోని.. బొంకూర్ గ్రామానికి చెందిన రవళి అనే యువతి సాఫ్ట్ వేర్ ఉద్యోగం వదిలి శుక్రవారం బొంకూర్ గ్రామంలోని సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. హైదరాబాదులోని ఒక సాఫ్ట్ వేర్ కంపెనీలో నెలకు రూ. 40 వేల జీతం తీసుకుంటున్నామన్నారు. గ్రామానికి సేవ చేయాలనే లక్ష్యంతో తాను బరిలో నిలిచానని రవళి అన్నారు. గ్రామస్తుల మద్దతుతో బొంకూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని చెప్పారు. గ్రామ సమస్యలపై పూర్తిగా అవగాహన ఉంది అని, గ్రామస్తులకు మరి ముఖ్యంగా వార్డు సభ్యుల సమస్య పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని మీ ఇంట్లో ఒక సోదరిగా చెల్లెలిగా అక్కగా మీకు తోడుంటానని.. గ్రామంలోని సమస్యలను పంచాయతీ అధికారులు, జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె అన్నారు. సర్పంచ్ అభ్యర్థిగా నాతోపాటు అన్ని వార్డుల సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

# విజయాలు చేకూర్చే బంగారు మైసమ్మ తల్లి దేవత

**శుక్రవారం మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు**



**జడ్చర్ల, డిసెంబర్ 5 (జనంసాక్షి):**

మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మ పేట శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవత విజయాలను చేకూర్చే తల్లిగా విరాజిల్లుతోంది. కావేరమ్మపేట బిబి బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవత భక్తులు కోరినకోర్కెలు తీర్చుతూ భక్తుల పాలిట కొంగుబంగారంగా నిలుస్తోంది. అమ్మవారిని పూజించిన వారికి అన్ని విధాల సుఖశాంతులు, సంతోషకరమైన వైవాహ జీవితాన్ని ప్రసాదిస్తుంది. ఇంట్లో ప్రశాంతమైన వాతావరణం నెలకొంటుంది. జీవిత లక్ష్యాలను సాధించి, విజయాలు పొందడంలో అమ్మవారు ఆశీస్సులు మెండుగా ఉంటాయి. అపరిమిత శక్తులు కలిగిన శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవత భక్తుల కష్టాలను తొలగిస్తుంది. శుక్రవారం కోరల పూర్ణిమ పురస్కరించుకుని అమ్మవారికి అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ సభ్యులు గోనెల నరేందర్, గుండు చంద్రశేఖర్, విజయ్ కుమార్, యాదగిరి, భక్తులు రామారావు లక్ష్మీ దంపతులు, పరశురాం దంపతులు, నరేందర్, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బుడ్డ తండా గ్రామ సర్పంచ్ ఏకగ్రీవ ఎన్నిక



**అచ్చంపేట డిసెంబర్ 5 (జనం సాక్షి) :** మండల పరిధిలోని బుడ్డ తాండ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి రామావత్ పార్వతి సీతారాంను గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అభ్యర్థి మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి రూ.21 లక్షలు ఖర్చు చేసి, అన్ని విధాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఆయన గ్రామ ప్రజలకు, యువకులకు కృతజ్ఞతలు తెలిపారు.








# గ్రామాల్లో ఎన్నికల ప్రచారం మొదలు

## యువత వైపే ప్రజల ముగ్గు

## సివిల్స్, డాక్టర్స్ నామినేషన్ దాఖలు

**పెబ్బేరు డిసెంబర్ 5 (జనం సాక్షి)**
గ్రామాల్లో ఎన్నికల ప్రచారం మొదలైంది. నామినేషన్ల పర్వం ముగియడంతో అభ్యర్థులు ఎవరు ఎవరన్నది పార్టీలు తేల్చుకునే పనిలోమయ్యారు. అదే దశలో అభ్యర్థులను బుజ్జగించే పనిలో నాయకులు మొదలుపెట్టారు. ప్రధానంగా ఈసారి స్థానిక సంస్థలు ఎన్నికల్లో మహిళా యువత ముందుకు రావడం గమనార్హం. మండల పరిధిలోని విశాఖపట్నం గ్రామానికి చెందిన ఎంబిబి చదివే నికిత నామినేషన్ దాఖలు చేశారు. అదే గ్రామానికి చెందిన సివిల్స్ కు ప్రిపేర్ అవుతున్న గ్రీష్మ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. చాలావరకు నామినేషన్లు యువత ఆసక్తి చూపడం కోసం మెరుపు. ఏది ఏమైనా నామినేషన్లు పూర్తి కావడంతో సర్పంచులు వార్డు సభ్యులు గోదావరిగా ఎన్నికల ప్రచారానికి సంసిద్ధమైనట్లే అని తెలుస్తుంది. ఈనెల 8 తరువాత అసలు ఎన్నికల ప్రచారం మొదలు కానుంది. ఒక్క గ్రామం కూడా ఏకగ్రీవం కాకపోవడంతో అభ్యర్థులు సమాలోచనలు చేస్తున్నారు.

## ఓటర్లకు తాయిలాలతో అభ్యర్థులు గాలం

**మల్దకల్ డిసెంబర్ 5 (జనంసాక్షి)** గ్రామపంచాయతీ ఎన్నికల బరిలో ఉంటామని నిర్ధారించుకున్న అభ్యర్థులు ఓటర్లను మచ్చిక చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఓటర్ జాబితా ముందు పెట్టుకుని అనుకూలమైన వారిని ఎవరో చూసుకుంటున్నారు. తటస్థంగా ఉండే వారిని సైతం తమ వైపు తిప్పుకొని విజయం దిశగా అడుగులు వేయాలని ప్రయత్నాలు ప్రారంభించారు. జనరల్ కేటగిరి కాకుండా మిగతా స్థానాలలో సైతం రసవత్తరంగా మారే అవకాశం ఉంది. ఖర్చుకు ఏమాత్రం లేకుండా వెనకాడు లేకుండా ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే విందులకు శ్రీకారం చుట్టారు. ఒక కుటుంబంలోని ఎక్కువ ఓట్లు ఉంటే వాటికి ఒక రేటు పెట్టి గంపగుత్తగా కొనుగోలు చేస్తున్నారు. దేవాలయాలు, కులసంఘాలు భవనాలు,గ్రామాభివృద్ధి పనులకు పెద్ద మొత్తంలో ముట్టజెప్పి ఓటు బ్యాంకును పదిలం చేసుకుంటున్నారు. ఆకట్టుకునేందుకు చీరలతో పాటు నగదు పంపిణీకి ప్రయత్నాలు చేస్తున్నారు.గత రెండు రోజుల నుండి రాత్రి, పగలు,మధ్యాహ్నం భోజనాలు వంటివి చేస్తున్నారు. పట్టణాలకు వెళ్లి భోజనాలు బిర్యానీలతోమునుగు తేలుతున్నారు.వలస వెళ్లిన ఓటర్లను ఆకట్టుకునేందుకు ఒకసారి కలిసి రాను పోను కిరాయిలు చార్జీలు అప్పచెప్పుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నుండి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్లను కూడా కలిసి వస్తున్నారు.ముఖ్యంగా కుల సంఘాల ఓట్లపై అభ్యర్థులు కన్నేశారు.కొంతమంది ఓటర్లకు మల్దకల్ జాతరలో మందు విందులతో డిన్నర్లు ఇస్తూ అభ్యర్థులు వారికి ప్రతిరోజు ఉదయం టిఫిన్లు మధ్యాహ్నం భోజనాలు రాత్రి మందు ఇస్తూ ఓటర్లను అకట్టుకుంటున్నారు.

# డిసిసి అధ్యక్షుడిగా ఎం.సంజీవ్ ముదిరాజ్ ప్రమాణ స్వీకారం

## కొత్త కలయికే పార్టీకి బలం, విజయం









**మహబూబ్‌నగర్ బ్యూరో డిసెంబర్ 05 (జనం సాక్షి)**
బీజిల్లా కాంగ్రెస్ పార్టీ కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన ఎం.సంజీవ్ ముదిరాజ్ ప్రమాణ స్వీకార మహోత్సవం జిల్లా కేంద్రంలోని డిసిసి కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నూతన అధ్యక్షుడిని అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత నాయకుల అనుభవం, కొత్త నాయకుల ఉత్సాహం కలిసినప్పుడే ఏ పార్టీ అయినా వృద్ధి సాధిస్తుందని, మహబూబ్‌నగర్ జిల్లాలో కాంగ్రెస్ విస్తరణకు ఇదే సరైన సమయమని, అందరూ కలిసికట్టుగా పనిచేసి క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. జిల్లాలో ఉన్న ప్రజాసమస్యల పరిష్కారంతో పాటు కొత్త అధ్యక్షుడి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందనే విశ్వాసాన్ని ఎమ్మెల్యే వ్యక్తం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయపథంలో అడుగులు వేయాలంటే సమష్టి కృషి అవసరమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రేవంత్ రెడ్డి నాయకత్వం వచ్చాకే పార్టీ బలపడ్డ తీరును ఈ సందర్భంగా గుర్తుకు చేశారు. అలాగే మాజీ డిసిసి అధ్యక్షులు జి.మధుసూదన్ రెడ్డి గారు గత మూడు సంవత్సరాలు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉండగా, పార్టీని నిలబెట్టడంలో పోషించిన పాత్ర చాలా కీలకం అని చెప్పారు. ఈసందర్భంగా మాజీ డిసిసి అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కొత్త వారికీ అవకాశాలు ఇవ్వడంతో పాటు పాత నాయకులకు గౌరవం తప్పనిసరిగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో నూతన డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ డిసిసి అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు, ఎఐసిసి ప్రత్యేక ఆహ్వానితులు డా. చల్లా వంశీచంద్ రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జి గోనెల శ్రీనివాసులు, టీపిసిసి ప్రతినిధి జహీర్ అక్తర్, సీనియర్ నాయకులు వినోద్ కుమార్, ఎన్.పీ. వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణా సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ రాధా అమర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ అవేజ్, ఎస్సీ సెల్ చైర్మన్ సాయిబాబా పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల బరిలో డి. దుర్గా భవాని

- గెలిచిన ఓడిన కాంగ్రెస్ పార్టీలోనే ఉంటా
- స్థానిక సర్పంచ్ ఎన్నిక కోసం ప్రథమంగా నా పేరు మంత్రి ప్రతిపాదించడం నా మొదటి విజయం
- రత్నగిరి ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యువతకు డ్రోన్ కంప్యూటర్ శిక్షణ వార్తలు ప్రచురించిన ఏకైక పత్రిక జనం సాక్షి

**వీపనగండ్ల, డిసెంబర్ 6 (జనం సాక్షి )**
మూడో విడత స్థానిక ఎన్నికల కోసం నిర్వహిస్తున్న ఎన్నికలలో స్థానిక సర్పంచ్ పదవి కోసం డి.దుర్గా భవాని నామినేషన్ సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు గ్రామానికి చేస్తున్న అభివృద్ధిని చూసి రాజకీయాల్లోకి రావాలనుకున్నానని అందుకే సర్పంచ్ పదవి కోసం పోటీ చేశానని అన్నారు. గ్రామ ప్రజలు నన్ను గెలిపిస్తే రాష్ట్రమంత్రి జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ యువ నాయకులు జూపల్లి అరుణ్ ల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈనెల 9వ తేదీ వరకు మంత్రి జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ యువ నాయకులు జూపల్లి అరుణ్ నా అభ్యర్థిత్వాన్ని బలపరుస్తారని నమ్మకంతో బరిలో ఉంటున్నానని అన్నారు. జనం సాక్షి విలేఖరిగా మంత్రి జూపల్లి కృష్ణారావు చేసిన ఎన్నో అభివృద్ధి పనులను, రక్తగిరి ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యువతి యువకులకు డ్రోన్, కంప్యూటర్ శిక్షణ లతో యువతకు ఉపాధి చూపిస్తున్న జూపల్లి అరుణ్ చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు తెలిసే విధంగా వార్తలు రాశారని అన్నారు. నేను స్థానిక ఎన్నికలలో ఎలాంటి పరిస్థితులు ఎదురైనా కాంగ్రెస్ పార్టీలో



కొనసాగుతానని అన్నారు. ప్రథమంగా మంత్రి జూపల్లి కృష్ణారావు స్థానిక ఎన్నికలలో నా పేరును ప్రతిపాదించడం మొదటి విజయమని అన్నారు.

# ఇసుక టిప్పర్ సీజ్



**కృష్ణ, డిసెంబర్ 5 (జనం సాక్షి) :** మండలం గుడేబల్లూర్ గ్రామ టై రోడ్డు వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను పోలీసులు సీజ్ చేశారు. శుక్రవారం ఉదయం అందాజు 2 గంటల సమయంలో కృష్ణ ఎస్సై నవీద్ సిబ్బంది టై రోడ్డు దగ్గర వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఒక టిప్పర్ కే.ఏ 33b7862 అనుమానాస్పదంగా తిరుగుతుండగా ఆపి తనిఖీ చేయగా ఆ టిప్పర్ నిండా ఇసుక ఉన్నదనీ తెలిపారు, అనుమతులు లేకుండా మాన్వి నుండి సైదాపుర తరలిస్తున్నాడని అట్టి టిప్పర్‌ను స్టేషన్‌కు తరలించి,డ్రైవర్ బుగ్గప్పపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కృష్ణ ఎస్ఐ నవిద్ తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన మూడో విడత నామినేషన్ ప్రక్రియ

## నామినేషన్ సెంట పరిశీలించిన ఎన్నికల సంఘం పరిశీలకు రాలు భారతి లక్పతి నాయక్

కౌడిపల్లి డిసెంబర్ 05, (జనంసాక్షి)

మూడో విడత ఎన్నికలలో భాగంగా చివరి రోజైన శుక్రవారం మూడో విడత నామినేషన్ల ప్రక్రియ పోటా పోటీగా జరిగాయి. వివరాల్లోకి వెళితే మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలో శుక్రవారం నామినేషన్ల గడువు ముగుస్తుం డడంతో నామినేషన్లు వేసేందుకు అభ్యర్థులు మండల కేంద్రం వద్ద బారులు తీరారు. ఉదయం 9 గంటల నుండే బ్యాండ్ బాజాలతో బాణాసంచాలు పేలుస్తూ, ఆయా పార్టీలకు చెందిన అభ్యర్థులు కార్యకర్తలు నామినేషన్ సెంటర్ వద్దకు చేరుకొని క్యూలైన్లు పాటించి నామినేషన్లు సమర్పించారు.

కౌడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మాటూరి శాఖయ్య,తొలిరోజు మొదటి నామినేషన్ వేయగా మూడవరోజు రెండవ నామినేషన్ సమర్పించారు. అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పోల నవీన్, మూడవరోజు రెండో నామినేషన్ సమర్పించారు. కౌడిపల్లికి చెందిన చంద్రం కృష్ణ గౌడ్,ఇండిపెండెంట్ అభ్యర్థిగా మూడవరోజు



తొలి,రెండవ, మూడవ, నామినేషన్ పత్రాలు సమర్పించారు. కౌడిపల్లి గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి సందేగళ్ళ కృష్ణ, చివరి రోజు నామినేషన్ సమర్పించారు. వెల్మకన్య గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కుమ్మరి శివలీల సతీష్, మూడవరోజు మూడు సెట్లను సమర్పించారు.

కుమ్మరి సతీష్ తో పాటు బిఆర్ఎస్ పార్టీ తరపున పది వార్డు మెంబర్ సభ్యులు నామినేషన్ వేశారు. నాగ్సాన్పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అల్మాయిపేట పద్మ మూడవరోజు రెండవ నామినేషన్ సమర్పించారు. దేవులపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రాజబోయిన శివరాజ్. మూడవరోజు మొదటి నామినేషన్ వేశారు. మహమ్మద్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బురిగారి యాదయ్య, మూడవరోజు రెండవ నామినేషన్ సమర్పించారు. కుకుట్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నీరుడి అశోక్ మూడవరోజు రెండవ నామినేషన్ సమర్పించారు.

వెల్మకన్న గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి కాజీపేట రాజేందర్, మూడవరోజు రెండవ నామినేషన్ పత్రాలు సమర్పించారు. రాజేందర్ తో పాటు పదిమంది వార్డు సభ్యులు నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నామినేషన్ ప్రక్రియకి సహకరించిన 8మంది రిటర్నింగ్ ఆఫీసర్లకు, 8మంది అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లకు గ్రామపంచాయతీ కార్యదర్శులకు గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని అభినందించారు.

# గ్రామాల అభివృద్ధికి నా సహకారం అందిస్తా

- మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మ
- సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించిన ఎంపీ

ఊర్కొండ డిసెంబర్ 05, ( జనం సాక్షి )



గ్రామాల అభివృద్ధికి నా వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని మహ బూబ్నగర్ ఎంపీ డీకే అరుణమ్మ తెలియజేశారు. నాగర్ కర్నూల్ జిల్లా ఊరు కొండ మండలంలోని రాంరెడ్డి పల్లి గ్రామంలో పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంంచ్ని, ఉప సర్పంచ్ వార్డు సభ్యులను ఎన్ను కున్న సందర్భంగా శు క్రవారం పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మను బీజేపీ రాష్ట్ర నాయకుడు ముచర్ల జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగి ంది. నూతన కార్యవర్గానికి ఎంపీ డీకే అరుణమ్మ శాలువాలతో సత్కరించి, రామ్ రెడ్డి పల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపాలని మీకు ఎల్లప్పుడూ నా సహకారం ఉంటుంది అని ఎంపీ హామీ ఇవ్వడం జరిగిందని సర్పంచ్ ఓర్సు అలివేలు ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్,వార్డు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.


# కృష్ణ మండలంలో ఆఖరి రోజు నామినేషన్ల జోరు

**సర్పంచ్ పదవికి సాయంత్రం 6 గంటా వరకు 44 మంది,వార్డులకు 124 మంది నామినేషన్లు**

**రాత్రి పది గంటలకు పైగా కొనసాగనున్న ప్రక్రియ**

కృష్ణ, డిసెంబర్ 5(జనం సాక్షి)

మూడో విడతలో జరగనున్న పంచాయితీ ఎన్నికల్లో భాగంగా కృష్ణ మండలంలో శుక్రవారం ఆఖరి రోజు సర్పంచ్ పదవికి వార్డులకు భారీగా నామినేషన్లు దాఖలు అయ్యాయి. సాయంత్రం 6 గంటల వరకు సర్పంచ్ పదవికి 44 మంది,వార్డులకు 124 మంది పోటాపోటీగా నామినేషన్లు దాఖలు చేశారు. అయితే నామినేషన్ల ప్రక్రియ కృష్ణ, కున్సీ, క్లస్టర్లలో రాత్రి వరకు కొనసాగుతుందని ఎంపీడీవో విజయలక్ష్మి అధికారులు తెలిపారు. మండలం మొత్తంలో వివిధ పార్టీల మద్దతు దారులు భారీగా నామినేషన్లు అభ్యర్థులు దాఖలు చేస్తుండడంతో నామినేషన్ల సంఖ్య భారీగా పెరగనుంది నామినేషన్ కేంద్రం వద్ద క్యూలో వేచి ఉన్నారు.



# సంస్కార్ పాఠశాలలో ఘనంగా వృత్తి నిపుణుల దినోత్సవం




జడ్చర్ల, డిసెంబర్ 5 (జనంసాక్షి):

మున్సిపాలిటీ పరిధిలో గల సంస్కార్ పాఠశాలలో నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ చిన్నారులతో శు క్రవారం వృత్తి నిపుణుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారులు భవిష్యత్తులో కావాలనుకున్న వృత్తులకు అనుగుణంగా కలెక్టర్, పోలీస్ ఆఫీసర్, డీఈవో, ఎంఈఓ, డాక్టర్, లాయర్, సైంటిస్ట్, పైలట్, ఇంజనీర్, డెంటిస్ట్, ప్రొఫెసర్, టీచర్, గార్డెనర్, నర్స్, ఫోటోగ్రాఫర్, రైతు, పారామెడికల్, సర్జన్, ఫైర్ మెన్, ఆర్మీ, పైలట్ ,నేవీ ఆఫీసర్ తదితర వేషధారణలలో ఆకట్టుకున్నారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిల్ప మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాల వైపు కృషి చేస్తూ, క్రమశిక్షణ పాటించి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పెద్దలను గౌరవిస్తూ వారి సూచనలు పాటిస్తే, భవిష్యత్తులో కోరుకున్న వృత్తిలో నిలదొక్కుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య సభ్యులు యు. రాధిక, సందీప్ గద్దం, తేజశ్రీ, ఉపాధ్యాయ బృందం కరుణ, సౌజన్య, సంధ్య, మౌనిక, తస్లీమ్, శోభ, అపర్ణ పాల్గొన్నారు.



## సందెపురాళ్ల పోటీల్లో విజేతలకు బహుమతుల పంపిణీ

మక్తల్, డిసెంబర్ 05 (జనంసాక్షి)

మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరిం చుకొని శుక్రవారం రోజు ఉత్సవాల్లో భాగంగా సందెపురాళ్ల పోటీల నిర్వహించగా విజేతలకు ఆలయ ధర్మకర్త ప్రాణేశ చారి, ఈవో కవిత చేతులమీదుగా దాత కీర్తిశేషులు ఆడెం లక్ష్మన్న రిటైర్డ్ టీచర్ కుమారుడు ఆడం గోపి బహుమతులను అందించారు. మొదటి బహుమతి కింద కర్నాటక నాగర్ దొడ్డి గ్రామానికి చెందిన ప్రతాప్ కు 10 తులాల వెండి, రెండో బహుమతి కింద గుడె బల్లూర్ గ్రామానికి చెందిన సూరికి ఆరు తులాల వెండి, మూడో బహుమతి కింద పంచదేవ్ పాడ్ గ్రామానికి చెందిన నగేశ్కు మూడు తులాల వెండి కడియాలను అందించారు. ఇటు లయన్స్ క్లబ్ మక్తల్, రెడ్ క్రాస్ సభ్యులు డాక్టర్ శ్రీరామ్ సైతం మొదటి బహుమతి కింద ప్రతాప్ కు 10 తులాల వెండి ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో అర్చకులు అరవిందాచారి, ఆనంద తీర్థ చారి, విష్ణు తీర్థ చారి, సిబ్బంది శ్రీనివాస్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పి మర్యాదపూర్వం కలిసిన జిల్లా డిటిఓ మెగా గాంధీ




నారాయణపేట జిల్లా బ్యూరో డిసెంబర్ 5(జనం సాక్షి): జిల్లా ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ డిటిఓ మెగా గాంధీ, ఏ ఎంవిఐ సాయి తేజ్ రెడ్డిలు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్‌ను శు క్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పులమొక్క అందించి కలుసుకున్నారు. సమావేశంలో రహదారి భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాల నివారణ, డ్రైవింగ్ అవగాహన కార్యక్రమాలపై పరస్పర చర్చ జరిగిం ది. భవిష్యత్తులో పోలీస్ శాఖ - ట్రాన్స్‌పోర్ట్ శాఖ కలిసి జిల్లా లో రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేసే చర్యలను చేపట్టాలని అధికారులు అభిప్రాయపడ్డారు.

# "గ్రామ అభివృద్ధియే నా ప్రథమ లక్ష్యం"

## ఆకునూరు సర్పంచ్ అభ్యర్థి జంగిటి బిక్షపతి

చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 05 :

చేర్యాల మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ అయిన ఆకునూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా జర్నలిస్ట్ జంగిటి బిక్షపతి నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధియే నా ప్రథమ లక్ష్యంగా ఎన్నికల బరిలో ఉంటున్నాను, సర్పంచ్‌గా గ్రామ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పిస్తే పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. మండల నాయకుడిగా సమాజ సేవ చేస్తూనే ఆయన గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో కూడా అందరితో ఆప్యాయంగా, సౌమ్యంగా మెదులు తాడని గ్రామస్థులు తెలుపుతున్నారు.





## మగానూర్‌లో చివరి రోజు భారీగా నామినేషన్లు

**- సర్పంచ్‌కు 63, వార్డులకు 192 మంది నామినేషన్లు**

**మాగనూర్ డిసెంబర్ 5 (జనం సాక్షి)**
గ్రామ పంచాయతీ 3వ విడత ఎన్నికల్లో భాగంగా శుక్రవారం మూడవ రోజు మండలంలో భారీగా నామినేషన్ల దాఖలు అయ్యాయి. సర్పంచ్ పదవీకి 63 మంది, వార్డులకు 192 మంది నామినేషన్ వేయడం జరిగిందని ఎంపిడిఓ శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రం మాగనూర్ పంచాయతీకి 5 నామినేషన్లు దాఖలు చేశారు. దండు జనార్ధనమ్మ కడేచూర్ మహాలక్ష్మి వాకిటి పూలవతి ఈడిగి లక్ష్మి నామినేషన్ దాఖలు చేశారు పుంజనుర్ శశికళ, రెండవ సెట్ నామినేషన్లు దాఖలు చేశారు.

## నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగాలి

**- ఎన్నికల జనరల్ అబ్జర్వర్ భారతి లక్పతి నాయక్**



**నర్సాపూర్ :** నర్సాపూర్, శివంపేట, కౌడిపల్లి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ని శుక్రవారం పరిశీలించారు. ఇప్పటివరకు వచ్చిన నామినేషన్ వివరాలు, టి పోల్ ఎంట్రీ ప్రక్రియని పరిశీలించి ఎన్నికల విధులకు సంబందించిన శిక్షణ కార్యక్రమాలు పూర్తి అయ్యాయా అని అధికారులను అబ్జర్వర్ అడిగి తెలుసుకున్నారు. నామి నేషన్ ప్రక్రియ సాఫీగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలాల తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ శ్రీనివాస్, ఆర్డిఓ మహిపాల్, సిఐ జాన్ రెడ్డి, ఎస్సై మురళి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల సామాగ్రి పంపిణీ సిద్ధం

**మల్దకల్ డిసెంబర్ 5 (జనంసాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోరెండో విడత జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలకు అవసరమైన సామాగ్రిని అధికారులు సిద్ధం చేస్తున్నారు. శుక్రవారం మల్దకల్ ఎంపీడీవో కార్యాలయంలో మూడు రోజుల నుంచి గ్రామపంచాయతీ కార్యదర్శులతో పాటు మండల పరిషత్ ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ సూర్యప్రకాశ్ రెడ్డిసిబ్బందితో కలిసి పీవో,ఏపీవోలకు అవసరమైన ఎన్నికలసామాగ్రిని సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు.



## నాశేష జీవితం లయన్స్ క్లబ్ సేవాలకే అంకితం

**- విశ్రాంతి ఆర్టీవో వీరస్వామి**



**నారాయణపేట డిసెంబర్ 5(జనం సాక్షి):** నాశేష జీవితం లయన్స్ క్లబ్ సేవాలకు అంకితమని నిరంతరం సామాజిక సేవాకార్యక్రమాలకు తాను పూర్తి సమయం కేటాయిస్తానని పదవులు శాశ్వతం కదాని మిలో ఒకడిగా నన్ను ఆదరించాలని తాము చేసే వృత్తిని లక్ష్యంతో ధేయంతో పనిచేసినప్పుడే సమాజంలో వృత్తికి వ్యక్తి కి గుర్తింపు వస్తుందని సమాజ సేవాలో పాల్గొనేందుకు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు రావాలని విశ్రాంత ఆర్టీవో వీరస్వామి అన్నారు. గతంలో నారాయణ పేట జిల్లా ఆర్టివోగా విధులు నిర్వహించి పదవి విరమణ పొంది జిల్లా కేంద్రానికి వచ్చిన వీర స్వామిని శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణ పేట్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అంతకు ముందు మహంకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆత్మ రాం ఏడికే శ్రీనివాస్ లాహొటి జనార్ధన్ రిటర్డ్ ఎంఈవో వెంకటయ్య బీం చందర్ గౌడ్ సదా నంద్‌చారి పాల్గొన్నారు.

## నామినేషన్ కౌంటర్ల ను పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్



**శివ్వంపేట, డిసెంబర్ 5 జనంసాక్షి :** నామినేషన్ల నిర్వహణపై సంబంధిత అధికారుల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ భారతి లక్పతి నాయక్ పేర్కొన్నారు.

శివ్వంపేట మండలంలో పంచాయతీ ఎన్నికల మూడో విడత నామినేషన్ల చివరి రోజు శుక్రవారం సాయంత్రం సమయంలో రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు భారతి లక్పతి నాయక్ ఆకస్మికంగా శివ్వంపేట మండల కేంద్రానికి చేరుకొని నామినేషన్ కౌంటర్లను పరిశీలించారు. కౌంటర్ల వద్ద నామినేషన్ ప్రక్రియను సజావుగా సాగుతుందా లేదా అనేది గమనించి ఆమె ఎన్నికల అధికారు లతో మాట్లాడుతూ ఇప్పటివరకు వచ్చిన నామినేషన్ల సంఖ్య ఎంత, అభ్యర్థులకు టోకెన్ విధానం ఎలా అమలు చేస్తున్నారని, పత్రాల పరిశీలన ఎలా జరుగుతుందో వివరంగా స్థానిక అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా, అభ్యర్థులు ప్రజలకు అందిస్తున్న సౌక ర్యాలపై ఆమె ఆరా తీశారు. ఎన్నికల నిర్వహణలో మరింత శ్రద్ధ వహించాలని ఆమె ఆదేశించారు. ఆమె వెంట నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తహసీల్దార్ కమలాద్రి, డియస్‌పి నరేందర్ గౌడ్, సీఐ రంగా కృష్ణ, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, ఎంపీఓ తిరుపతి రెడ్డి, ఎస్సై మధుకర్ రెడ్డి పాల్గొన్నారు.



## నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

**జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు**

**మెదక్, డిసెంబర్ 5 (జనం సాక్షి):**
మూడో విడత చివరి రోజు స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియను దృష్టిలో ఉంచుకుని పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసనట్టు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు. మూడో విడత లో భాగంగా నామినేషన్ ప్రక్రియ జరుగుతున్న గ్రామ పంచాయతీలు, వార్డుల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్టు చెప్పారు. కొల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధిలో నిబంధనలు అమల్లో ఉంటాయని, కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉందని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో అనవసర గొడవలు, అవాంఛనీయ చర్యలకు పాల్పడే వ్యక్తులపై ఎన్నికల నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. అభ్యర్థులు, వారి అనుయాయులు ఎన్నికల ప్రవర్తనా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎస్పీ వెంట ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, కూల్చారం ఎసై హమ్మద్ మోహినొద్దీన్, సిబ్బంది ఉన్నారు.

## తూప్రాన్ హెచ్డిఎఫ్సి బ్యాంకులో బంగారంపై రుణాలు కౌంటర్

**తూప్రాన్ డిసెంబర్ 5 (జనం సాక్షి):**
ప్రజలకు మరింత సేవలందించడానికి తూప్రాన్ హెచ్డిఎఫ్సి బ్యాంకు తూప్రాన్ బ్రాంచ్‌లో బంగారంపై రుణాలు ఇవ్వడానికి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు బ్యాంకు ఏరియా మేనేజర్ నితిన్ రాజు తెలిపారు. తూప్రాన్ హెచ్డిఎఫ్సి బ్యాంకులో బంగారం రుణాలు కౌంటర్‌ను కౌంటర్‌ను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని అందులో భాగంగానే బంగారంపై రుణాలు ఇవ్వడానికి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఒక గ్రామం 24 క్యారెట్ల గోల్డ్ పై 8400 ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేల్స్ మేనేజర్ విజయకుమార్ సేల్స్ మేనేజర్ ప్రసాద్ బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ పవన్ బ్రాంచ్ సేల్స్ మేనేజర్ మల్లేష్ క్యాషియర్ హాజీ బాబా తదితరులు పాల్గొన్నారు.





## ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

**- అల్లంతోట బావి తండా సర్పంచ్ అభ్యర్థి రాత్లావత్ జ్యోతి సుధీర్ నాయక్**

**వెల్దండ డిసెంబర్ 5 ( జనంసాక్షి ) :**
అల్లం తోట బావి గ్రామపంచాయతీ సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రాత్లావత్ జ్యోతి సుధీర్ నాయక్ అన్నారు. శుక్రవారం అల్లం తోట బావి తండా గ్రామపంచాయతీ పరిధిలోని కల్యాణ వాగు తండాలో సర్పంచ్ అభ్యర్థి ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతి సుధీర్ నాయక్ మాట్లాడుతూ.. గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన, అభివృద్ధి చేయాలని తపన, నిరంతర పట్టుదలతో సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని, ఉంగరం గుర్తుకు ఓటు వేసి తమను



అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి జ్యోతి సుధీర్ నాయక్ తో పాటు, రాష్ట్ర లంబాడి హక్కుల పోరాట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ శంకర్ నాయక్, మాజీ ఎంపిటిసి హనుమంతు నాయక్, రామచంద్రనాయక్, నర్సింగ్ నాయక్, కీమ్యా నాయక్, దాసు నాయక్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొల్చారంలో కోలాహలంగా నామినేషన్లు

మూడు సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం






**మెదక్, డిసెంబర్ 5 (జనం సాక్షి):** జిల్లాలోని మూడో విడత ఎన్నికలు జరగనున్న కొల్చారం ఎంపీడీవో కార్యాలయం వద్ద చివరి రోజైన శుక్రవారం నామినేషన్ల పర్వం కోలాహలంగా కొనసాగింది. కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి మద్దతుదారులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు పెద్ద ఎత్తున తరలి వచ్చి నామినేషన్లు దాఖలు చేశారు. ఏటిగడ్డ మాందాపూర్ గ్రామం నుంచి పేరోళ్ల విమలమ్మ (బిఆర్ఎస్), వాసురం తాండా నుంచి వినోద్ నాయక్ (బిఆర్ఎస్), పోతిరెడ్డిపల్లి గ్రామం నుంచి వజ్జల లతాశ్రీ, (కాంగ్రెస్) అభ్యర్థులు సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం కావడంతో శుక్రవారం నామినేషన్లు దాఖలు చేశారు. అలాగే కొల్చారం సర్పంచిగా బిజెపి పార్టీ మద్దతుదారు పాల్వంచ రాజేందర్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ మద్దతుదారు రాజాగౌడ్, పోతనశెట్టిపల్లి సర్పంచ్‌గా బిజెపి మద్దతుదారు దయాకర్ గౌడ్, కిష్టాపూర్ సర్పంచ్‌గా కాంగ్రెస్ మద్దతుదారు మల్లేశం గౌడ్, పైతర సర్పంచ్‌గా టిఆర్ఎస్ మద్దతుదారు రవితేజ రెడ్డి, తుక్కాపూర్ సర్పంచ్‌గా బిఆర్ఎస్ మద్దతుదారు దొడ్ల ఆంజనేయులు, తుక్కాపూర్ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ మద్దతుదారు శ్రీశైలం, అప్పాజీపల్లి సర్పంచ్‌గా టిఆర్ఎస్ మద్దతు దారు ధనురాజ్, చిన్నగంపూర్ గ్రామం నుంచి కాంగ్రెస్ మద్దతు దారు మధుసూదన్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థి పిల్లెల రాజ గౌడ్, కొంగోడు నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి స్వామి, కిష్టాపూర్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా నాగుల గారి ప్రవళిక తో పాటు పలువురు నాయకులు ఆయా గ్రామాలకు సర్పంచ్ నామినేషన్లు వేశారు. మేళ తాళాలతో, సన్నాయి రాగాలతో మద్దతుదారులను కూడగట్టుకొని నాయకులు భారీ ఊరేగింపుగా నామినేషన్లు దాఖలు చేశారు. ఎవరికి వారే గెలుపు తమదేనంటూ ధీమా వ్యక్తం చేస్తూ కార్యకర్తల కులాహలంతో హర్షం వ్యక్తం చేస్తూ టపాసులు పేల్చారు. హయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు నాయకులు మద్దతు దారులు ఉన్నారు.

# నిరంతరం జర్నలిస్టుల సమస్యల పరిష్కారం దిశగా ఆలోచించాలి




**- టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్**

**- మహబూబ్ నగర్ నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక**

**మహబూబ్ నగర్ టౌన్ డిసెంబర్ 05(జనం సాక్షి):**
నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, నూతన జిల్లా కార్యవర్గం నిరంతరం జర్నలిస్టుల సమస్యల పరిష్కారం దిశగా ఆలోచించాలని టియుడబ్ల్యుజె రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారులు మల్యాల బాలస్వామి, ప్రశాంత్ ల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ మాట్లాడుతూ విలువలతో కూడిన జర్నలిజం చేస్తూ నీతి నిజాయితీ తో పనిచేయాలని సూచించారు. అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, అక్రిడేషన్ కార్డుల మంజూరుకు యూనియన్ పనిచేస్తుందని అన్నారు. జర్నలిస్టులకు ఎలాంటి అనారోగ్య సమస్యలు వచ్చినా జిల్లా యూనియన్ అండగా ఉండి వారికి సహాయ సహకారాలు అందజేయాలని సూచించారు. త్వరలో జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి జర్నలిస్ట్ కుటుంబాలకు వైద్య సేవలు అందించాలని చెప్పారు. అదే విధంగా జర్నలిస్టులకు శిక్షణా తరగతులు నిర్వహించాలని అన్నారు. మత్తుకు బానిస అవుతున్న యువతను వ్యసనాల నుంచి బయటికి వచ్చేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. యూనియన్ కు ప్రత్యేకంగా హెల్త్ కన్వీనర్, ఎడ్యుకేషన్ కన్వీనర్ లను నియమించాలని కోరారు. నూతన కార్యవర్గం క్రమశిక్షణతో పనిచేసి యూనియన్‌కు మంచి పేరు తీసుకు రావాలని అన్నారు.

**జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా కాటం నాగరాజు, సతీష్ రెడ్డి ఎన్నిక..**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజెయు) మహబూబ్నగర్ జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా కాటం నాగరాజు (దిశ) ఉపాధ్యక్షులుగా: కె. పవన్ కుమార్ రెడ్డి (టిజి న్యూస్), మెరాజ్ (సిటి ఇండియా న్యూస్), ఐలమోని శేఖర్ (ప్రజా పక్షం),కరణం భాస్కర్ రావ్ (వేకువ సమయం) కార్యదర్శి: ఎన్. సతీష్ రెడ్డి (వార్త) సంయుక్త కార్యదర్శులు: ఎం రవీందర్ గౌడ్ (సిటి ఇండియా న్యూస్), ఎం.డి. జాఫర్ (4 టివి), .ప్రభాకర్ (మనతెలంగాణ), గోకులం వెంకటేష్ (టిఎస్ న్యూస్), కోశాధికారిగా జిల్లెల రఘు (విజయ (క్రాంతి) కార్యవర్గ సభ్యులుగా దేవరకద్ర - ప్రశాంత్ (దిశ) సిసికుంట - వేణుగోపాల చారి (ఆంధ్రజ్యోతి), భూత్పూర్ - గొడుగు వెంకటయ్య (వార్తా), గండీడ్ - వీరాజీ (దిశ), నవాబ్పేట్ - శేఖర్ (వార్తా), రాజాపూర్ - శివ ప్రసాద్ గౌడ్ (జనం సాక్షి), అడ్డాకల్ - శేఖర్ (విజయ క్రాంతి), మహబూబ్నగర్ - అనిల్ కుమార్ (సిటి ఇండియా న్యూస్), మహబూబ్నగర్ శివ కుమార్ (మెగా 9), హన్వాడ - వెంకటేష్ గౌడ్ (దిశ), బాలానగర్ - నర్సింహా రెడ్డి (ఆంధ్రజ్యోతి), మిడ్జిల్ - ఎం. శ్రీనివాసులు (మన తెలంగాణ) కోయిల్ కొండ - రామకృష్ణ (వార్తా), జడ్చర్ల - వేణు (మన ఊరు), డెస్క్ జర్నలిస్టు - మాణిక్ రావ్ (సాక్షి), మహబూబ్నగర్ - ఎన్. చంద్ర శేఖర్ గౌడ్ ఫోటో జర్నలిస్టు (మన తెలంగాణ), మహ్మదాబాద్ - కొత్త గోపాల్ (విజయ క్రాంతి) లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దత్తు స్వామి, రామాంజనేయులు, విజయరాజు, విద్యాసాగర్, చిక్కా వెంకటరమణ, శ్రీనివాస్ గౌడ్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ హింస నిర్మూలన థీమ్‌తో విద్యార్థులకు అవగాహన

ప్రమాదాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు అత్యంత కీలకమని అదనపు ఎస్పీ అన్నారు. ఆన్‌లైన్ హరాస్మెంట్, సైబర్ మోసాలు, లైంగిక దోపిడీ, అసభ్యకర కంటెంట్ ప్రాచుర్యం, ఇంపర్సనేషన్, స్టాకింగ్, ట్రాకింగ్, ఫోటో మోర్ఫింగ్, వ్యక్తిగత సమాచార దుర్వినియోగం, డిజిటల్ బ్లాక్‌మెయిల్ వంటి పలు రకాల సైబర్ నేరాల గురించి విద్యార్థులకు వివరించారు. డిజిటల్ హింసను నివారించడంలో చట్టపరమైన అవగాహన, ముందస్తు జాగ్రత్తలు, సురక్షిత డిజిటల్ ప్రవర్తన అత్యంత అవసరమని అదనపు ఎస్పీ సూచించారు. ఆన్‌లైన్‌లో ఏవైనా అనుమానాస్పద చర్యలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని విద్యార్థులకు సూచించారు.

మహిళలు, పిల్లల భద్రత కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని సానుకూల దిశలో వినియోగించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రతి విద్యార్థి కనీసం మరో ముగ్గురికి ఈ అవగాహనను పంచాలని అదనపు ఎస్పీ మహేందర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెదక్ సైబర్ క్రైమ్ డియస్పి సుభాష్ చంద్ర బోస్, జూనియర్ కళాశాలలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మలయ్య, బాయ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ మలేష్, మెదక్ టౌన్ ఎసై అమర్, భరోసా ఎసై సూచిత, భరోసా కోఆర్డినేటర్ సౌమ్య, భరోసా లీగల్ అడ్వైసర్ శ్వేతా, సైబర్ క్రైమ్ సిబ్బంది, సయ్యద్, సతీష్, సాయి కిరణ్, పాల్గొన్నారు.

# తూప్రాన్ హెచ్డీఎఫ్సీ బ్యాంకులో బంగారం పై రుణాలు కౌంటర్

**తూప్రాన్ డిసెంబర్ 5 (జనం సాక్షి):** ప్రజలకు మరింత సేవలందించడానికి తూప్రాన్ హెచ్డిఎఫ్సి బ్యాంకు తూప్రాన్ బ్రాంచ్‌లో బంగారంపై రుణాలు ఇవ్వడానికి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు బ్యాంకు ఏరియా మేనేజర్ నితిన్ రాజు తెలిపారు. తూప్రాన్ హెచ్డిఎఫ్సి బ్యాంకులో బంగారం రుణాలు కౌంటర్‌ను కౌంటర్ ను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని అందులో భాగంగానే బంగారంపై రుణాలు ఇవ్వడానికి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఒక గ్రామం 24 క్యారెట్ల గోల్డ్ పై 8400 ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేల్స్ మేనేజర్ విజయకుమార్ సేల్స్ మేనేజర్ ప్రసాద్ బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ పవన్ బ్రాంచ్ సేల్స్ మేనేజర్ మల్లేష్ క్యాషియర్ హాజీ బాబా తదితరులు పాల్గొన్నారు.

## కస్టమ్ మిల్లింగ్ రైస్ గడువులోపు పెట్టాలి

మాట్లాడుతూ రబి (యాసంగి) 2024-25 కొరకు సమర్పించవలసిన సీఎంఆర్ బ్యాలెన్స్ బకాయిల విషయంలో, మెదక్ జిల్లా అధికారుల సమక్షంలో సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోబడ్డాయన్నారు. బకాయిలు ఉన్న మిల్లర్లు తమకు కేటాయించిన రోజు వారీ టార్గెట్లను తప్పనిసరిగా నిర్దిష్టంగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినారు. రోజు వారీ లక్ష్యాలను పూర్తి చేయనట్లయితే సంబంధిత మిల్లర్లు డిఫాల్ట్ పరిగణించబడే ఆస్కారం ఉందని, అలాగే వారికి కేటాయించిన ధాన్యాన్ని ఇతర మిల్లులకు బదిలీ చేసే అవకాశం లేకపోలేదని .అదనంగా, సీఎంఆర్ స్వీకరణకు చివరి తేదీ 28.02.2026 మాత్రమే అని, ఈ గడువు అనంతరం ఏ విధమైన సీఎంఆర్ స్వీకరణ చేపట్టబడదని అధికారులచే స్పష్టంగా తెలియజేయబడినది. సంబంధిత మిల్లర్లు గడువు ముగిసేలోపు తమ రోజు వారీ టార్గెట్ల ను యథావిధిగా పూర్తి చేసి బాధ్యతాయు తంగా వ్యవహరించాలని సూచించారు.

## 6న జిల్లా స్థాయి మౌంటెన్ సైకిల్ పోటీలు

**మక్తల్, డిసెంబర్ 05 (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి .మల్లారెడ్డి, బి. విజయ కాంతారావు ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, వనపర్తి జిల్లా ఇంచార్జ్ విశ్రాంత పీఈటి బి.గోపాలం ఆధ్వర్యంలో ఈనెల 6న ఆదివారం వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో వనపర్తి జిల్లా స్థాయి మౌంటెన్ సైకిల్ పోటీలు బాలికలకు 5 కిలోమీటర్లు, బాలురకు 10 కిలోమీటర్లు నిర్వహిస్తున్నామని వనపర్తి జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఇంచార్జ్ బి.గోపాలం తెలిపారు. జిల్లాలోని ఆసక్తి గల బాలబాలికలు ఈనెల 6న ఆదివారము బోనఫైడ్, ఆధార్ కార్డుతో, సొంత సైకిల్‌తో ఖిల్లా ఘనపూర్ కేజీబీవీ పాఠశాల పిఈటి చిట్టెమ్మకు రిపోర్టు చేయాలని బి గోపాలం తెలిపారు. వనపర్తి జిల్లా స్థాయి మౌంటెన్ సైకిలింగ్ పోటీలు 14,16,18, సంవత్సరాల లోపు బాల బాలికలకు(5, 10కి.మీ) పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి సర్టిఫికెట్స్, మెడల్స్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. గెలుపొందిన విజేతలకు ఈ నెల చివరి వారంలో రంగారెడ్డి జిల్లాలో జరుగు రాష్ట్రస్థాయి సైకలింగ్ పోటీలకు పంపుతామని తెలిపారు. వనపర్తి జిల్లాలోని పిఈటిలు, పిడీలు, తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలని బి.గోపాలం తెలిపారు.

## అప్రమత్తంగా ఉండాలి : జిల్లా వైద్యాధికారి



**పాపన్నపేట, డిసెంబర్ 5 (జనంసాక్షి) :** పాపన్నపేట ప్రాథమిక వైద్యా ఆరోగ్య కేంద్రంను జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను,ల్యాబ్,మందుల ను పరిశీలించారు. వైద్య సేవల తీరును రోగులతో మాట్లాడి తెలుసుకున్నారు. సమయపాలన పాటించాలని,స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వారికీ పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ప్రోగ్రామ్ అధికారులు హరిప్రసాద్,నవ్య,వైద్యాధికారి అన్వార్,సిబ్బంది సిహెచ్ వో చందర్,రమేష్, శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

## నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన ఏసిపి

నామినేషన్ స్వీకరణ కేంద్రా లలో, నామినేషన్ ప్రక్రియను గురించి తెలుసుకొని,పోలీస్ సిబ్బంది కి నామినేషన్ సెంటర్ దగ్గరలో 100మీ.ల లోపు నిషేధిత ఉత్తర్వులు అమలులో ఉంటాయని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో కోహెడ ఎస్సై అభిలాష్ కానిస్టేబుల్ కొమురయ్య ,మురళి పాల్గొన్నారు.